# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దినపత్రిక
TELUGU DAILY NEWS PAPER

సంపుటి:04 సంచిక: 53 శుక్రవారం 03.04.2026 పేజీలు: 08

Published By: Hydarabad - Rangareddy - sangareddy - Medak Nalgonda - warangal - Mahabubnagar - Karimnagar


# అలవికాని హామీలతో కాంగ్రెస్ దగా

యువతను ముంచిన రేవంత్ సర్కార్

జాబ్ క్యాలెండర్‌కు మంగళం

2 లక్షల ఉద్యోగాల హామీ బోగస్

కాంగ్రెస్ సర్కార్‌పై హరీష్‌రావు ఆగ్రహం



కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర యువతను తీవ్రంగా దగా చేసిందని, ఎన్నికలకు ముందు అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కి, అధికారంలోకి వచ్చాక ముంచిందని బీఆర్ఎస్ పక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ ఆరిఫ్‌తో పాటు మరో 25 మంది సభ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలరెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

2

తెలంగాణ కెరటం:

# డిగ్రీ లెక్చరర్ పోస్టుల్లో అక్రమాలకు కుట్ర


## జీవోలు 104, 29, 46, 81లను రద్దు చేయాలి : కల్వకుంట్ల కవిత



హైదరాబాద్ :తెలంగాణ కెరటం: గ్రూప్–1 తరహాలో డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులను తమవారికే కట్టబెట్టడానికి కాంగ్రెస్ పాలకులు కుట్రలు చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో బుధవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు దక్కకుండా ప్రతి నోటిఫికేషన్‌కు ఏదో ఒక జీవో అడ్డంకిగా పెడుతున్నారని ఆరోపించారు. డిగ్రీ లెక్చరర్ల పోస్టుల కోసం వేసిన నోటిఫికేషన్‌కు అడ్డుగా జీవో నంబర్ 4 తెచ్చారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పీహెచ్‌డీ చేసిన వారికి 25 మార్కుల వెయిటేజీ, ఇంటర్వ్యూకు 10 మార్కులంటూ నిబంధనలు తమ వారికి అనుకూలంగా మార్చుకుంటున్నారని విమర్శించారు. పీహెచ్‌డీ అడ్మిషన్లే లేకుండా 25 మార్కుల వెయిటేజీ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. స్టేట్ ఎలిజిబుల్ టెస్ట్ మూడేళ్లుగా నిర్వహించకపోవటంతో ఎంతో మందికి అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.డీయస్సీకి జీవో నంబర్ 104, గ్రూప్స్‌కు జీవో నంబర్ 29, పోలీసు ఉద్యోగాలకు జీవో నంబర్ 46, గురుకులాలకు జీవో నంబర్ 81, మహిళా రిజర్వేషన్లు రాకుండా జీవో నంబర్ 4 ను తెచ్చారని కవిత చెప్పారు. గత ప్రభుత్వం గానీ ఈ ప్రభుత్వం గానీ ఈ జీవోలను కనీసం సమీక్షించలేదని విమర్శించారు. ప్రభుత్వానికి నిరుద్యోగులకు శాపంగా మారిన జీవోలపై సమీక్షించే సమయం లేదా అని కవిత ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పుడిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే నిరుద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులతో కలిసి ఐక్య పోరాటం చేస్తామని హెచ్చరించారు. 15 లక్షల రేషన్ కార్డులను తొలగించేందుకు చేపట్టిన సర్వేను వెంటనే నిలిపివేయాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఆమె హెచ్చరించారు.

**దళిత క్రైస్తవుల అంశంపై అధ్యయనం**

దళితులు క్రైస్తవులైతే వారికి అంతకు ముందున్న ఎస్సీ హోదా రద్దు అవుతుందంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును, ఆ అంశాన్ని అధ్యయనం చేస్తున్నట్టు కల్వకుంట్ల కవిత తెలిపారు. గురువారం మీడియా ప్రతినిధులతో ఆమె ఇష్టాగోష్టిగా మాట్లాడారు. అధ్యయనం అనంతరం ఆ అంశంపై ఒక వైఖరి తీసుకుంటామని ఆమె తెలిపారు. అసెంబ్లీలో అధికార, ప్రతిపక్షాలు పరస్పర విమర్శలతో ఒకరి అవినీతిని మరొకరు బయటపెట్టుకున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ భుజంపై తుపాకీ పెట్టి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై గురి పెట్టారన్నారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా కోసం పోరాడుతామని తెలిపారు. మావోయిస్టులది, తమది ఒకటే ఎజెండా అనీ, వారు తమతో కలిసి వస్తారని ఆమె తెలిపారు. కల్వకుర్తి నియోజక వర్గంలో కుర్మిద్దలో పేద గిరిజనుల భూములు టీజీఐసీసీ లాక్కొవడానికి వ్యతిరేకంగా త్వరలో పోరాటం చేస్తామని తెలిపారు. పార్టీ ఆవిర్భావం రోజు ఎజెండా చెప్పేందుకే ప్రాధాన్యమిస్తామన్నారు.






# టాప్ లెవల్.. గ్రీనరీ!

పర్యావరణ పరిరక్షణలో తెలంగాణ బెస్ట్

వనమహోత్సవంతో రాష్ట్రమంతటా పచ్చదనం

గణనీయంగా పెరిగిన అటవీ విస్తీర్ణం

వన్యప్రాణాలకు అవాసంగా అమ్రాబాద్ ఫారెస్ట్

ఎకో టూరిజానికి కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ


ములుగు జిల్లాలో 64.64 శాతంతో అత్యధిక అటవీ విస్తీర్ణం

కేంద్రం చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వేలో వెల్లడి

పర్యావరణ పరిరక్షణ, అటవీ విస్తీర్ణం పెంపులో తెలంగాణ రాష్ట్రం సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. తాజాగా విడుదలైన సామాజిక, ఆర్థిక సర్వే ప్రకారం.. దక్షిణాది రాష్ట్రాలలో పచ్చదనం పెంపులో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'వన మహోత్సవం' (తెలంగాణకు హరితహారం) ఫలితాలు ఇప్పుడు క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నాయి. అటవీ విస్తీర్ణం పెరగడమే కాకుండా, రాష్ట్రంలో వన్యప్రాణుల సంఖ్య కూడా గణనీయంగా పెరగడం విశేషం.కేంద్రం విడుదల చేసిన గణాంకాల ప్రకారం రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అడవులు ప్రస్తుతం 24.69 శాతానికి చేరుకున్నాయి. ఇది జాతీయ సగటు అయిన 23.59 శాతం కంటే ఎక్కువ కావడం గమనార్హం. కొన్నేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమాల వల్ల రాష్ట్రంలోని మొత్తం అటవీ విస్తీర్ణం 27,688 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. దక్షిణాదిలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ పచ్చదనంలో ముందంజలో ఉంది.

2

తెలంగాణ కెరటం:







# మూసీపై ముందుకే!


## ప్రక్షాళనపై ప్రభుత్వానికి ఊరట

గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు ఎన్జీటీ గ్రీన్ సిగ్నల్

పటోళ్ల కార్తీక్‌రెడ్డి పిటిషన్ కొట్టివేత

2

మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టులో తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT) ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చి, గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి దారి సుగమం చేసింది. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు ముందస్తు అనుమతులు తీసుకోలేదని వచ్చిన ఫిర్యాదుపై స్పందించిన ఎన్జీటీ, ప్రభుత్వం వైపు మొగ్గు చూపించింది. దీంతో హైదరాబాద్‌లో మూసీ నది అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగే అవకాశం ఏర్పడింది. పటోళ్ల కార్తీక్ రెడ్డి వేసిన పిటిషన్‌ను ఎన్జీటీ పూర్తిగా కొట్టివేసింది. పిటిషన్‌లో సరైన ఆధారాలు లేవని ట్రిబ్యునల్ స్పష్టం చేసింది. ఈ తీర్పు తెలంగాణ ప్రభుత్వానికి పెద్ద ఊపిరి పీల్చుకునే అవకాశం కల్పించింది.



# టాప్‌లెవల్.. గ్రీనరీ!

## పర్యావరణ పరిరక్షణలో తెలంగాణ బెస్ట్

- వనమహోత్సవంతో రాష్ట్రమంతటా పచ్చదనం
- గణనీయంగా పెరిగిన అటవీ విస్తీర్ణం
- వన్యప్రాణాలకు అవాసంగా అమ్రబాద్ ఫారెస్ట్
- ఎకో టూరిజానికి కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ
- ములుగు జిల్లాలో 64.64 శాతంతో అత్యధిక అటవీ విస్తీర్ణం
- కేంద్ర చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వేలో వెల్లడి

**తెలంగాణ కెరటం:** పర్యావరణ పరిరక్షణ, అటవీ విస్తీర్ణం పెంపులో తెలంగాణ రాష్ట్రం సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. తాజాగా విడుదలైన సామాజిక, ఆర్థిక సర్వే ప్రకారం.. దక్షిణాది రాష్ట్రాలలో పచ్చదనం పెంపులో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వనమహోత్సవం' (తెలంగాణకు హరితహారం) ఫలితాలు ఇప్పుడు క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నాయి. అటవీ విస్తీర్ణం పెరగడమే కాకుండా, రాష్ట్రంలో వన్యప్రాణుల సంఖ్య కూడా గణనీయంగా పెరగడం విశేషం.కేంద్రం విడుదల చేసిన గణాంకాల ప్రకారం రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అడవులు ప్రస్తుతం 24.69 శాతానికి చేరుకున్నాయి. ఇది జాతీయ సగటు అయిన 23.59 శాతం కంటే ఎక్కువ కావడం గమనార్హం. కొన్నేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమాల వల్ల రాష్ట్రంలోని మొత్తం అటవీ విస్తీర్ణం 27,688 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. దక్షిణాదిలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ పచ్చదనంలో ముందంజలో ఉంది.



### అమ్రాబాద్‌లో పులుల గర్జన

అటవీ విస్తీర్ణం పెరగడం వల్ల వన్యప్రాణులకు సురక్షితమైన అవాసాలు లభిస్తున్నాయి. ము ఖ్యంగా నల్లమల అడవుల్లోని అమ్రాబాద్ టైగ ర్ రిజర్వ్ పులుల సంరక్షణలో అద్భుతమైన ఫలితాలను సాధించింది. 2018లో కేవ లం 12గా ఉన్న పెద్దపులుల సంఖ్య, 2026 నాటి కి 42కి పెరగడం ఒక చారిత్రాత్మక విజ యం. అనుకూలమైన వాతావరణం, వేటాడటానికి అవసరమైన ఆహారం సమృద్ధిగా దొ రుకుతుండటంతో పులుల జనాభా ఏటా పె రుగుతోంది. దేశంలోనే అతిపెద్ద పులుల ఆ వాసంగా నల్లమల అడవులు గుర్తింపు పొందాయి.

**రాష్ట్రాల వారీగా గ్రీనరీ..**

1. తెలంగాణ: 24.69%
2. ఆంధ్రప్రదేశ్: 22.87%
3. మహారాష్ట్ర: 20.13%
4. కర్ణాటక: 19.96%
5. తమిళనాడు: 17.83%

### జిల్లాల వారీగా పచ్చదనం

రాష్ట్రంలోని జిల్లాల వారీగా పరిశీలిస్తే, ములుగు జిల్లా 64.64 శాతంతో అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగి మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత కొత్తగూడెం (41.38%), భూపాలపల్లి (41.15%) జిల్లాలు ఉన్నాయి. అయితే, కరీంనగర్ జిల్లా కేవలం 2.29 శాతంతో చివరి స్థానంలో ఉంది. ప్రభుత్వం ఇప్పుడు తక్కువ పచ్చదనం ఉన్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది.

### 33 శాతం లక్ష్యం వైపు అడుగులు

రాష్ట్ర మొత్తం భూభాగంలో 33 శాతం అటవీ విస్తీర్ణం ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోంది. ఇందులో భాగంగా 202425లో 19.03 కోట్లు, 202526లో 15.73 కోట్ల మొక్కలను నాటడం జరిగింది. రాష్ట్రంలో ప్రస్తుతం 2,939 వృక్ష జాతులు, 365 పక్షి జాతులు కొలువై ఉండి జీవ వైవిధ్యాన్ని చాటుతున్నాయి.

### పర్యాటక కేంద్రంగా అమ్రాబాద్

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ను కేవలం సంరక్షణ కేంద్రంగానే కాకుండా, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. నాగర్‌కర్నూల్, నల్గొండ జిల్లాల సరిహద్దుల్లో ఉన్న ఈ ప్రాంతం భవిష్యత్తులో పర్యావరణ పర్యాటకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారనుంది. పచ్చదనం పెంపుతో పాటు జీవ వైవిధ్యాన్ని కాపాడటంలో తెలంగాణ చూపిస్తున్న ఈ చొరవ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది.

# మూసీపై ముందుకే ప్రక్షాళనపై ప్రభుత్వానికి ఊరట

- గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు ఎన్‌జీటీ గ్రీన్ సిగ్నల్
- పటోళ్ల కార్తీక్‌రెడ్డి పిటిషన్ కొట్టివేత



**తెలంగాణ కెరటం:** మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్ట్‌లో తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT) ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చి, గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి దారి సుగమం చేసింది. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు ముందస్తు అనుమతులు తీసుకోలేదని వచ్చిన ఫిర్యాదుపై స్పందించిన ఎన్జీటీ, ప్రభుత్వం వైపు మొగ్గు చూపించింది. దీంతో హైదరాబాద్‌లో మూసీ నది అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగే అవకాశం ఏర్పడింది. పటోళ్ల కార్తీక్ రెడ్డి వేసిన పిటిషన్‌ను ఎన్జీటీ పూర్తిగా కొట్టివేసింది. పిటిషన్‌లో సరైన ఆధారాలు లేవని ట్రిబ్యునల్ స్పష్టం చేసింది. ఈ తీర్పు తెలంగాణ ప్రభుత్వానికి పెద్ద ఊపిరి పీల్చుకునే అవకాశం కల్పించింది.

### గాంధీ సరోవర్ పేరుతో కీలక ప్రాజెక్టు

హైదరాబాద్‌కు జీవనాడి అయిన మూసీ నది కాలక్రమేణా కాలుష్యంతో నిండిపోయింది. దీన్ని శుభ్రం చేసి, అందమైన రివర్‌ఫ్రంట్‌గా మార్చాలని తెలంగాణ ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా ప్రయత్నాలు చేస్తోంది. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ ఈ క్రమంలో కీలకమైన భాగం. ఇక్కడ సరోవరం నిర్మాణం ద్వారా నది నీటిని సంరక్షించడం, పర్యావరణ సమతుల్యం కాపాడడం సాధ్యమవుతుందని సీఎం రేవంత్ రెడ్డి పలు వేదికలలో స్పష్టం చేస్తున్నారు.

# అలవికాని హామీలతో కాంగ్రెస్ దగా

- యువతను ముంచిన రేవంత్ సర్కార్
- జాబ్ క్యాలెండర్‌కు మంగళం
- 2 లక్షల ఉద్యోగాల హామీ బోగస్
- కాంగ్రెస్ సర్కార్‌పై హరీష్‌రావు ఆగ్రహం



**తెలంగాణ కెరటం:** కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర యువతను తీవ్రంగా దగా చేసిందని, ఎన్నికలకు ముందు అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కి, అధికారంలోకి వచ్చాక ముంచిందని బీఆర్ఎస్ పక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ ఆరిఫ్‌తో పాటు మరో 25 మంది సభ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలరెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..ప్రస్తుత రాజకీయాల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలంటే సోషల్ మీడియాలో అత్యంత చురుకుగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడంలో సోషల్ మీడియానే నేడు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలి అని పిలుపునిచ్చారు.

### జాబ్ క్యాలెండర్ లేదు....

జాబ్ క్యాలెండర్ లేదు, కొత్తగా ఉద్యోగాల కల్పన లేదు. వారు చెప్పిన రెండు లక్షల ఉద్యోగాల హామీ పూర్తిగా బోగస్ అని తేలిపోయింది. యువతతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచించిందని మండిపడ్డారు. అవ్వాతాతలకు పెన్షన్లు పెంచకుండా, కోటి మంది మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వకుండా, రైతన్నలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేసింది. ఈ ప్రభుత్వ తీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మీలాంటి యువత ముందుకొచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలి. కాంగ్రెస్ చేస్తున్న ప్రతి మోసాన్ని సోషల్ మీడియా వేదికగా సామాన్య ప్రజలందరికీ తెలిసేలా చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు పార్టీ ఇన్‌ఛార్జి ఆదర్శ్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సలేశ్వరం జాతర ప్రారంభం... భక్తుల రద్దీకి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 2): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల పరిధిలోగల సలేశ్వరం జాతర లింగమయ్య దర్శనం బుధవారం నుంచి ప్రారంభమైంది ఈ సందర్భంగా సర్లేశ్వరం వచ్చే భక్తుల కోసం విసిరుతో ఏర్పాట్లు చేశామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ బుధవారం నల్లమల అటవీ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటించి జాతర ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని లింగాల మండలంలోని సుందరమైన నల్లమల అడవులు మధ్య వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సలేశ్వరం లింగమయ్య స్వామి జాతర బుధవారం ఉదయం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమైంది. ప్రతి సంవత్సరం జరిగే ఈ జాతరకు తెలంగాణతో పాటు పక్క రాష్ట్రాల నుండి కూడా వేలాది మంది భక్తులు తరలివస్తుండటం విశేషం. ప్రకృతి సోయగాల నడుమ జరిగే ఈ జాతర భక్తులకు ఆధ్యాత్మిక, ఆనందాన్ని వంచుతుందన్నారు. మూడు రోజులపాటు కొనసాగే ఈ మహోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం ముందస్తుగా విస్తృత ఏర్పాట్లు చేపట్టిందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తునయి, ముఖ్యంగా తాగునీటి సరఫరా, అన్నదానం, విశ్రాంతి మండపాలు, తాత్కాలిక నివాస సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఏర్పాట్లపై భక్తులతో కలెక్టర్ ఆరా తీశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన క్యూలైన్లు, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను వారు సమీక్షించారు. అలాగే సీసీ కెమెరాల ద్వారా నిఘా వ్యవస్థను బలోపేతం చేసి భద్రతను మరింత కట్టుదిట్టం చేశామని, వైద్య సేవల పరంగా కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు అధికారులు తెలిపారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే చికిత్స అందించేందుకు మెడికల్ క్యాంపులు, అంబులెన్స్ సదుపాయాలు సిద్ధంగా ఉంచారు. అడవి ప్రాంతం కావడంతో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచినట్లు, ఏమన్నా ఇబ్బందులు ఉంటే తెలపాలని కలెక్టర్ భక్తులను కోరారు. భక్తులు సురక్షితంగా మరియు సౌకర్యవంతంగా జాతరలో పాల్గొనేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జాతర మూడు రోజులపాటు అధికారులు 24 గంటలు పర్యవేక్షణ కొనసాగిస్తారని, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ కూడా పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, భక్తుల రద్దీ ఉన్న ప్రాంతాల్లో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. భద్రత పరంగా ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ పర్యటనలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ అమరేందర్, అచ్చంపేట ఆర్డీఓ యాదగిరి,తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# హనుమాన్ జయంతి రోజున బైకు ర్యాలీలో పాల్గొన్న మాద్రి పృథ్విరాజ్



తెలంగాణ కెరటం ఏప్రిల్ 02 పటాన్ చెరువు పటాన్చెరు పట్టణంలోని పంచముఖి హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఘనమైన బైక్ ర్యాలీలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ ఈ కార్యక్రమంలో గూడెం మధుసూదన్ రెడ్డి గారు కూడా పాల్గొని కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చారు. భక్తి, ఐక్యత, దేశభక్తి సందేశాలను చాటి చెప్పిన ఈ ర్యాలీ విజయవంతంగా నిర్వహించబడింది.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక వార్డు సభలో పాల్గొన్న ఎమ్మెల్యే




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 2): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మున్సిపల్ లోని 14వ వార్డు మరియు 2వ వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు అధ్యక్షతన గురువారం నిర్వహించిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక వార్డు సభ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు ఉ అచ్చంపేట ఏమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని. పట్టణ ప్రజలకు ఉపయోగపడే పనులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పాలకవర్గానికి సూచించారు. పారిశుధ్యం, తాగు నీరు, వీధిదీపాల నిర్వహణ అంశాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. మున్సిపాలిటీకి మంజూరయ్యే నిధులతో పాటు అదనపు నిధుల మంజూరుకు కృషిచేస్తానని తెలిపారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో అధికారులు, సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్లు, కౌన్సిలర్ లు, ఉన్నతాధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన అఖిల భారత యాదవ సంఘం నాయకుడు - కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బండి సదానందం యాదవ్



తెలంగాణ కెరటం, ఏప్రిల్ 02, మందమర్రి టౌన్ మందమర్రి పాత బస్టాండ్ లో ఉచిత చలివేంద్రాన్ని యాదవ సంఘం నాయకుడు బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సదానందం మాట్లాడుతూ కాకా వెంకటస్వామి జ్ఞాపకార్థం మందమర్రి పాత బస్టాండ్ లో చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని ప్రతి ఒక్కరు ఎండలు ముదురుతున్నాయి కనక దాహన్ని తీర్చుకోవడానికి వినియోగించుకోవాలని తెలిపారు. చెన్నూరు శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని అందులో భాగంగానే స్వర్గీయ కాకా వెంకట్ స్వామి జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల తిరుపతి, నాగుల దుర్గయ్య, తోట నరహరి, రామస్వామి, ఆర్ రామ్ రెడ్డి, ఆటో యూనియన్ రామిరెడ్డి, తోటరాజు తదితరులు పాల్గొన్నారు.

# హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గిరి ప్రదక్షణ మహోత్సవం



తెలంగాణ కెరటం మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 02) మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని రాంపల్లి దాయర గ్రామంలో హేమాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి పాదములను తాకిన సూర్యకిరణాలు -- భక్తి పారవశ్యంలో గిరిప్రదక్షిణ మహోత్సవం ఘనంగా నిర్వహణలి చైత్ర పౌర్ణమి మరియు శ్రీ హనుమత్ విజయోత్సవం శుభసందర్భాన్ని పురస్కరించుకుని, హేమాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం యందు ప్రతి పౌర్ణమి రోజున నిర్వహించే గిరిప్రదక్షిణ కార్యక్రమం నేడు అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉదయం పవిత్రమైన వేళలో లిశ్రీ వేంకటేశ్వరస్వామి వారి పాదములను సూర్యకిరణాలు తాకిన దివ్య దృశ్యంలి భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. మేళా తాళాల నడుమ భక్తులు నృత్యాలు చేస్తూ, గీతాలాపనలు చేస్తూ భక్తి భావంతో తన్మయత్వం పొందారు. తదుపరి, లిశ్రీ వీరాంజనేయస్వామి వారికి విశేష అభిషేకంలి నిర్వహించి, పుష్ప--ఫల నైవేద్యాలు సమర్పించగా, వేదపండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు లిశ్రీ వీరాంజనేయస్వామి వారి లాకెట్లి ను ప్రసాదంగా అందజేయడం జరిగింది. ఈ మహోత్సవంలో స్థానిక భక్తులు, గ్రామ ప్రజలు, అందరూ కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నిర్వాహకులు మరియు దేవస్థానం చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి సేవా సంఘాల సభ్యులు అందరూ కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.

# సలేశ్వరం వెళ్లే భక్తులకు కఠిన నిబంధనలు సాయంత్రం ఏడు దాటితే ఎంట్రీ డి.ఎస్.పి పల్లె శ్రీనివాస్



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 2): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం లింగాల మండల పరిధిలో గల సలేశ్వరం జాతరకు వెళ్లే భక్తులకు సాయంత్రం హెడ్ దాటిన తర్వాత లోతట్టు ప్రాంతాలకు వెళ్లకూడదని సకాలంలో సలేశ్వరం లింగమయ్య స్వామిని దర్శించుకుని




తిరిగి డిఎస్పి పల్లె శ్రీనివాసు భక్తులకు సూచించారు సాయంత్రం దాటితే తర్వాత భక్తులకు వరహాబాద్ వద్ద ఎంట్రీ ఉండదని సమయ పరిమిత విధించారు. భక్తుల రద్దీ రోజు రోజుకు అధికమవడంతో భక్తుల భద్రత దృశ్య ఈ నిబంధనలు విధించినట్లు తెలిపారు జాతరకు వచ్చే భక్తులు ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు తమ ప్రయాణాన్ని సమయానికి అనుగుణంగా చేసుకొని రావాలని సూచించారు. సాయంత్రం ఏడు దాటిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ లోయలోకి అనుమతి ఇవ్వబడదని సూచించారు. జాతర ముగింపు రోజైన శుక్రవారం ఏప్రిల్ 3న భారీగా రద్దీ ఉండే అవకాశం ఉన్నందున భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం సలేశ్వరం లోయలో అధిక జన సందోహం కారణంగా ఆక్సిజన్ స్థాయి పడిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. దీంతో చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణీలకు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు సలేశ్వరం జాతరకు రాకపోవడం మంచిదన్నారు. భక్తులు అధికారుల సూచనలను పాటిస్తూ సహకరించాలని డిఎఫ్సి భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# అచ్చంపేట వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో లిఫ్ట్ పనిచేయక రోగుల అవస్థలు

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 2): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన లిఫ్ట్ పనిచేయకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులు వృద్ధులు మహిళలు నానా అవస్థలు పడుతున్నారు. మూడవ ఫ్లోర్ వరకు వెళ్లాలంటే రోగులు మెట్లు ఎక్కి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆసుపత్రి వర్గాలు పట్టించుకోకపోవడంతో రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలో అందించేందుకు అత్యంత అధినాతన సౌకర్యం ఏర్పాటు ప్రమాదాలను నివారించడానికి ట్రామా కేర్ సెంటర్ ఉష్ణోగ్రత ప్రమాణాలను కంట్రోల్ చేయడానికి, బ్లడ్ బ్యాంక్ నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాటు వ్యర్థపదార్థాల కోసం కావాల్సిన పరికరాల పునరుద్ధరణ లెఫ్ట్ పునరుద్ధరణ, రోగులకు మంచాల ఏర్పాటు, ఫర్నిచర్ ఇతర సౌకర్యాల ఏర్పాట్లు, ఐసీయూ యూనిట్ లో ప్రత్యేక ఏర్పాట్లు కంప్యూటర్లు ఏర్పాటు చేయడం వంటివి దీర్ఘకాల సమస్యలు ఉన్నాయి. పై సౌకర్యాలను రోగులకు సమకూర్చే ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం తోపాటు ప్రశాంతంగా ఉంటుందని, రోగులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక లోపం వల్ల అనేకసార్లు లిఫ్ట్ మురాయించినట్లు సంబంధిత కాంట్రాక్టర్ ఆరు నెలల క్రితమే రద్దయినట్లు సమాచారం. దాదాపు మూడు నెలలుగా లిఫ్ట్ పని చేయడం లేదని ఆసుపత్రి వర్గాలు లిఫ్ట్ చేసేందుకు ఎంత ప్రయత్నం చేసినా కుదరలేదని తెలిపాయి. విద్యుత్ సాంకేతిక లోపాన్ని సరి చేసే కాంట్రాక్టర్ లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు రోగులు. నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాల నుంచి ఆస్పత్రికి వచ్చే రోగులకు ఏకైక పెద్ద ఆసుపత్రి అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి. ఏదేమైనాప్పటికీ లిఫ్ట్ పనిచేసే విధంగా చూడాలని రోగులు కోరుతున్నారు.

**రోగుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్న స్టాఫ్ నర్సులు,:-**

ఆసుపత్రికి వచ్చే పేద మధ్యతరగతి వర్గాల ప్రజలు




వైద్య సేవలు నిమిత్తం ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సుతోపాటు సీనియర్ ఉద్యోగులు రోగులపట్ల అమర్యాదగా ప్రవర్తిస్తూ ఎదురు దాడి చేసే విధంగా మాట్లాడుతున్నారని రోగులు వాపోతున్నారు. అస్తమా, ఆయాసం ఇతర సమస్యలు తో వచ్చే వారికి వైద్యం అందించే సిబ్బంది మరింత ప్రేమతో రోగులకు వైద్యం అందిస్తే 50% రోగాలు తగ్గిపోతాయి అంటారు. కానీ ఇక్కడ ఆ పరిస్థితి లేదు గురువుల పట్ల సీనియర్ వైద్య సిబ్బంది విసుగుతో వైద్యం చేస్తున్నారు. రోగుల పట్ల వారి ప్రవర్తన మార్చుకోవడం లేదని ఆసుపత్రికి వచ్చే రోగులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు దాదాపు 100 వరకు సహజ కానుకలు చేయాల్సి ఉంటుంది. కానీ అలాంటి పరిస్థితి అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కడ దరిదాపుల్లో కనిపించలేదు. కాన్పు కాస్త ఇబ్బంది ఉంటే చాలు జిల్లా కేంద్రానికి రెఫర్ చేస్తు చేతులు దులిపేసుకుంటున్నారు. లేదా ఇతర ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్ళమని చెబుతున్నారని వైద్యాధికారులపై ఆరోపణలు ఉన్నాయి. గత డిసెంబర్ మాసంలో 21సిజరిన్, సహజ కాన్పులు 22, జనవరి నెలలో 16 సహజ కాన్పులు 29 సిజరిన్ చేసినట్లు విద్యాధికారులు తెలిపారు. అంటే దాదాపు లెక్కల ప్రకారం 50% కూడా సహజ కల్పన జరగలేదని తెలుస్తోంది.

**ఆస్పత్రి సూపరింటెంట్ శ్రీనివాసరావు వివరణ:-**

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సాంకేతిక లోపంతోనే లిఫ్ట్ పనిచేయడం లేదని గతంలోనే రెండు పర్యాయాలు లిఫ్ట్కు మరమ్మతులు చేయించామని, అయినప్పటికీ లిఫ్ట్ మళ్లీ మురయిస్తుందని సూపర్నెంట్ శ్రీనివాసరావు అంటున్నారు. త్వరగా రోగులతో పాటు సిబ్బంది సైతం ఇబ్బంది పడుతున్నారని, ఆసుపత్రిలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు కోసం సంబంధిత వైద్య కమిషనర్ దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. దాదాపు ఆరు నెలల క్రితమే లెఫ్ట్ కు సంబంధించిన కాంట్రాక్టు ఇతర సాంకేతిక లోపాలు సరిచేసే టెండర్ రద్దయిందన్న విషయాన్ని గుర్తు చేశారు. రోగుల పట్ల కొందరు సీనియర్ ఉద్యోగులు అమర్యాదగా ప్రవర్తిస్తున్నట్లు నా దృష్టికి వచ్చిందని అలా ప్రవర్తించకుండా అందరికీ తగిన సూచనలు చేస్తామన్నారు. రోగులతో వైద్య సిబ్బంది స్నేహపూర్వకంగా ఉండడం వల్ల దాదాపు సగం రోగం నయం చేసిన వాళ్ళం అవుతామన్నారు.

# హనుమాన్ జయంతి ఉత్సవాలను పర్యవేక్షించిన కలెక్టర్




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 02 : కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి 11 గంటలకు క్షేత్ర స్థాయిలో కొండగట్టులో కొనసాగుతున్న హనుమాన్ జయంతి ఉత్సవాలను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి సందర్శించి, భక్తులకు కల్పించిన సౌకర్యాలను, ఉత్సవాలు జరుగుతున్న తీరును, దీక్షపరుల మాల విరమణ తీరును, కోనేరు పరిసరాలను, ఆలయ పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ఏర్పాట్లను ప్రత్యక్షంగా ఆలయ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలలో వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ.. ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు పెద్ద మొత్తంలో హాజరవుతున్నారని అందుకు అనుగుణంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్న దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, సిబ్బంది తమ కేటాయించిన స్థానాల్లో తమ విధులు నిర్వహించాలని, పార్కింగ్ సదుపాయాలు సరిపడా ఉండేలా చూడాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు సూచించారు. మాల విరమణ క్యూ లైన్లు, కేశఖండన లైన్లు, భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు..వైద్య శిబిరాలు 24ఐ7 సిద్ధంగా ఉండాలని, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు బుధవారం రాత్రి సుమారు నాలుగు గంటల పాటు ఆలయ పరిసరాల్లో జయంతి జరుగుతున్న తీరును భక్తులకు కల్పించిన సౌకర్యాలను క్షేత్రస్థాయిలో దగ్గరుండి పరిశీలించారు. ఈ జయంతి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగే విధంగా తగిన అన్ని రకాల కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. హనుమాన్ జయంతి ఉత్సవాలకు హాజరవుతున్న భక్తులు జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్ల పట్ల మరియు కల్పించిన సదుపాయాల పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజ గౌడ్, ఆలయ ఈవో అంజనా రెడ్డి, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డిపిఓ మదన్మోహన్, డిపిఆర్ఓ నరేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలకు పటిష్ట భద్రత

**రాత్రి వేళల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు రేడియం స్టిక్కర్ల వినియోగం**

**భక్తుల కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్**

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 02 : హనుమాన్ జయంతి సందర్భంగా






కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అర్ధరాత్రి ఆకస్మికంగా పర్యటించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, అత్యవసర సేవల అందుబాటు వంటి అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేస్తూ, పోలీస్ అధికారులకు, సిబ్బందికి వైర్లెస్ సెట్ల ద్వారా ఎప్పటికప్పుడు సూచనలు, ఆదేశాలు జారీ చేస్తూ అన్ని విభాగాల మధ్య సమన్వయం కల్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మాల విరమణ, దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని ఆదేశించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పటిష్ట బందోబస్తు కొనసాగించాలని, అనుకోని ఘటనలు చోటుచేసుకున్న వెంటనే స్పందించేలా యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు.

**భక్తుల కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు..**

భక్తులకు తక్షణ సహాయం అందించేందుకు పోలీస్, రెవెన్యూ, వైద్య శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా కాలినడకన వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మార్గమధ్యంలో సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసి, తాగునీరు, ప్రథమ చికిత్స, మార్గదర్శక సేవలు అందిస్తున్నారు.

**రాత్రి వేళల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు రేడియం స్టిక్కర్ల వినియోగం..**

హనుమాన్ దీక్ష తీసుకున్న దీక్షపరులు కాలినడకన కొండగట్టుకు చేరుకునే సమయంలో ముఖ్యంగా రోడ్డు ఇరువైపులా జాగ్రత్తగా నడుస్తూ, వాహనాలను గమనిస్తూ తమ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఎలాంటి రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలో భాగంగా భక్తుల యొక్క బ్యాగులు, జెండాలు, ఇతర వస్తువులపై రేడియం స్టిక్కర్లను అంటించడం జరిగింది. చీకటి సమయంలో కూడా ఈ రేడియం స్టిక్కర్లు స్పష్టంగా కనిపించడంతో వాహనదారులు దూరం నుంచే భక్తులను గమనించి తమ వాహనాల వేగాన్ని తగ్గించే అవకాశం ఉంటుంది. దీని ద్వారా రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చన్నారు.

# మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమైన గ్రామసభ

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2: కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం రంగం పేట గ్రామం లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఈ రోజు నుండి ప్రారంభమైన గ్రామసభ కార్యక్రమం లో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జయజయ హే తెలంగాణ రాష్ట్ర గీతం తో గ్రామ సభ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని సర్పంచ్ వినిపించారు. ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న పథకాల వివరాలు, లబ్ధిదారుల సంఖ్యను ప్రకటించారు:రైతు భరోసా పథకం కింద -- 342 మంది రైతులుఇందిరమ్మ ఇళ్ల పథకం కింద -- 11 మంది లబ్ధిదారులుగృహ జ్యోతి పథకం కింద -- 167 మందిసన్న రకం వడ్ల కొనుగోలు బోనస్ కింద -- లబ్ధిదారులు లేరు చేయూత పథకం కింద -- 194 మందికళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ పథకం కింద -- 7 మంది రేషన్ కార్డుల కింద -- 22 మంది అలాగే, ప్రభుత్వ పథకాలకు అర్హులైన, ఇప్పటికే లబ్ధి పొందుతున్న వారి పేర్లను సభలో చదివి వినిపించారు. గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యంతో సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఈ గ్రామసభ వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకున్న లబ్ధిదారులు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా గ్రామ స్థాయిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు గ్రామ సభ నిర్వహించడం




జరుగుతుందని ఈ గ్రామ సభలో ప్రభుత్వ సంక్షేమ పథకాల పై చర్చలు జరపడం, లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించడం, గ్రామ అభివృద్ధి అవసరాలను గుర్తించడం, గ్రామ సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలను నిర్ణయించడం ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. ఈ సమావేశంలో రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ. 500/-కి గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్ వంటి ప్రధాన సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించబడుతుందని అదేవిధంగా, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియట్ వరకు అల్పాహార పథకం, మధ్యాహ్న భోజన పథకం, దివ్యాంగ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాల పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, వడ్ల కొనుగోలు బోనస్, పెన్షన్లు వంటి కొత్త పథకాల పై కూడా వివరాలు అందించబడతాయని గ్రామ సభలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు, యువత, స్వయం సహాయక సంఘాల సభ్యులు ,పథకాల లబ్ధిదారులు అందరూ భాగస్వాములు కావాలని, గ్రామ సమస్యలను గుర్తించి వాటికి ప్రాధాన్యత కేటాయించి, సంబంధిత రిజిస్టర్ లో నమోదు చేసి పరిష్కార చర్యలు చేపట్టడంజరుగుతుందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా చేయడం లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామ ప్రజలందరూ ఈ గ్రామ సభలో తప్పనిసరిగా పాల్గొని ప్రభుత్వ పథకాల పై పూర్తి సమాచారం తెలుసుకొని తమఅభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ప్రజలను కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ సాలేహా సుల్తానా, జిల్లా అధికారులు, మండలాధికారులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సాధికారత యొక్క నైతికత

ఖమ్మం, ఏప్రిల్ 2 (తెలంగాణ కెరటం):ఇస్లాం, స్త్రీలు గురించిన ప్రస్తుత చర్చ తరచుగా తీవ్రమైన అభిప్రాయాలలో చిక్కుకుపోతుంది. ఒకవైపు, ఈ మతం ఎల్లప్పుడూ పరిమితులను విధిస్తుందని భావించే లౌకిక విమర్శకులు ఉండగా, మరోవైపు, స్త్రీల అణచివేత అనేది ఖురాన్ గ్రంథ సందర్భానికి దాని మూల పాఠానికి సరైన వ్యాఖ్యానమని వాదించే తీవ్రవాద వ్యాఖ్యానాలు ఉన్నాయి. ఈ రెండో అభిప్రాయాన్ని ఎదుర్కోవాలంటే, లోతైన పరిశీలన, విశ్లేషణ ఖురాన్ యొక్క నైతిక పునాదిపై దృష్టి అవసరం. ఇది ఏడవ శతాబ్దపు అరేబియాలో లింగ సమానత్వం అనే ఒక విప్లవాత్మకమైన భావనను పరిచయం చేసింది. సాధికారత, కొత్త పాశ్చాత్య భావన కాదు. ఇది లింగం భేదం లేకుండా, మానవులంతా నైతిక బాధ్యతలో సమానులేనని భావించే ఒక అసలైన ఇస్లామిక్ సూత్రం యొక్క పునరుజ్జీవనం. ఈ సమానత్వమే ఇస్లాంలో మహిళల హక్కులకు పునాది, ఇది ఇతరులను బహిష్కరించడానికి మతాన్ని ఉపయోగించుకునే తీవ్రవాద నమ్మకాలను నేరుగా వ్యతిరేకిస్తుంది. పితృస్వామ్య దృక్పథానికి మూలం మానవ గౌరవం గురించిన అపార్థమే. ఈ నమ్మకాలు తరచుగా పురుషులు సహజంగానే శ్రేష్ఠులని వాదిస్తూ, ఒక శ్రేణిని సృష్టించడానికి కొన్ని శ్లోకాలను సందర్భోచితంగా ఉపయోగిస్తాయి. పితృస్వామ్య కథనానికి మూలం అస్తిత్వ గౌరవాన్ని తప్పుగా అర్థం చేసుకోవడమే. ఖురాన్ మానవశాస్త్రం మానవాళిని ఒకే ఆత్మ నుండి సృష్టించడంతో ప్రారంభమవుతుంది, ఇది లింగానికి అతీతమైన ఒక ఉమ్మడి సారాన్ని సూచిస్తుంది. తీవ్రవాదులు 'రక్షణ' అనే ముసుగులో మహిళలను గృహానికే పరిమితం చేయాలని వాదించినప్పుడు, వారు సృష్టికర్త మానవులందరికీ ప్రసాదించిన మహిళల సహజసిద్ధమైన గౌరవాన్ని హరించివేస్తున్నారు. ఈ గౌరవం పురుష సంరక్షకుడు ఇచ్చే బహుమతి కాదు, ఇది హక్కు. ఈ దైవశాస్త్రపరమైన ఆధారాన్ని తిరిగి పొందడం ద్వారా, ఇస్లాంలో సాధికారత యొక్క నైతిక విలువలు ఉనికిలో ఉండటానికి అనుమతిని కోరవని, కానీ ఒక వ్యక్తి తన సామర్థ్యాన్ని నెరవేర్చుకోకుండా నిరోధించే మానవ నిర్మిత అవరోధాలను తొలగించాలని డిమాండ్ చేస్తాయని మనం కనుగొంటాము.తీవ్ర పితృస్వామ్యానికి వ్యతిరేకమైన అత్యంత శక్తివంతమైన ఆయుధం 'విద్య'. ఇస్లామిక్ ఆదేశానికి, తీవ్రవాద ఆచరణకు మధ్య అంతరం అత్యంత అగాధంగా ఉండే రంగం ఇదే. జ్ఞానాన్ని పొందడం ప్రతి ముస్లిం యొక్క విధి అని ప్రవక్త సంప్రదాయం చెబుతుంది. తీవ్రవాద బృందాలు బాలికల పాఠశాలలను మూసినప్పుడు, వారు మతాపచారం చేస్తున్నారు. ఈ ఆధునిక నిషేధాలకు చారిత్రక ఆధారాలు స్పష్టమైన ఖండనగా నిలుస్తాయి. ప్రపంచంలోనే అత్యంత పురాతన డిగ్రీ ప్రదాన విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొందిన అల్-ఖరవియిన్ విశ్వవిద్యాలయాన్ని, క్రీ.శ 859 లో స్థాపించినది భక్తిపరురాలైన ముస్లిం మహిళ ఫాతిమా అల్-ఫిహ్రీ. ఇస్లాం స్త్రీల అజ్ఞానాన్ని నిర్దేశిస్తుందని అంటే, తమ కాలంలోని ప్రముఖ పురుష న్యాయవేత్తలకు బోధించిన వేలాది మంది మహిళా పండితులు, లేదా ముహద్దిథాత్‌ల వారసత్వాన్ని విస్మరించడమే. విద్య అనేది ఒక యంత్రాంగం, దీని ద్వారా మహిళలు ఇతరుల వ్యాఖ్యానానికి వస్తువులుగా ఉండటం నుండి తమ సొంత విధికి తామే కర్తలుగా మారతారు. వస్తువు నుండి విషయంగా మారే ఈ పరివర్తన సహజంగానే ప్రజా భాగస్వామ్యం, ఆర్థిక ప్రాతినిధ్యం రంగంలోకి విస్తరిస్తుంది. స్త్రీ పరిధి పూర్తిగా వ్యక్తిగతమైనదని తీవ్రవాద కథనం నొక్కి చెబుతుంది. అయినప్పటికీ ప్రాథమిక ఇస్లామిక్ చరిత్రలోని మూలరూపాలు మరింత చైతన్యవంతమైన వాస్తవికతను సూచిస్తున్నాయి. ప్రవక్త మొదటి భార్య అయిన ఖదీజా ఒక విజయవంతమైన వ్యాపారి, వెంచర్ క్యాపిటలిస్ట్. ఆమె సంపద తొలినాళ్లలోని సమాజాన్ని పోషించింది. ఆయిషా బింత్ అబీ బక్ర్ ఒక రాజకీయ నాయకురాలు, ప్రముఖ న్యాయవేత్త. ఆమె అంతర్దృష్టులు మతం యొక్క చట్టపరమైన పునాదులకు రూపునిచ్చాయి. ఈ వ్యక్తులు ఒక కొత్త సామాజిక వ్యవస్థకు రూపకర్తలు. సాధికారత యొక్క నైతిక విలువలు, ఒక మహిళ తన సమాజం యొక్క సామాజిక-రాజకీయ జీవితంలో పాల్గొనడం అనేది ఆధునిక విలాసం కాదని, అది ఒక చారిత్రక పూర్వవృత్తాంతం అని మనం గుర్తించాలని కోరుతున్నాయి. తీవ్రవాద భావజాలాలు మహిళలను బహిరంగ వేదిక నుండి తుడిచివేయాలని చూసినప్పుడు, వారు తమ అభద్రతాభావాలకు అనుగుణంగా చరిత్రను తిరిగి రాయడానికి ప్రయత్నిస్తున్నారు.వినయంపై అధికంగా దృష్టి పెట్టడం అనేది, పురుషులను వారి బాధ్యతల నుండి తప్పించుకునేలా చేస్తూ, స్త్రీలను నియంత్రించడానికి తరచుగా ఉపయోగించబడుతుంది. ఖురాన్‌లో, స్త్రీల గురించిన ఆదేశం కంటే ముందే పురుషులు తమ చూపులను తగ్గించుకుని, వినయంగా ఉండాలనే ఆదేశం వస్తుంది. సామాజిక నైతిక విలువల బాధ్యతను పూర్తిగా స్త్రీలపై మోపడం ద్వారా, పితృస్వామ్య భావజాలం బాధితులను నిందించే సంస్కృతిని సృష్టిస్తుంది, ఇది ఇస్లాంలో భాగం కాదు. నిజమైన సాధికారత అంటే ఇతరులను నియంత్రించడం నుండి, లింగ భేదం లేకుండా ప్రతి ఒక్కరిలో మంచి నడవడికను పెంపొందించడం వైపు పయనించడం. ఇది స్త్రీలను కేవలం గౌరవానికి లేదా ప్రలోభానికి చిహ్నాలుగా చూడకుండా, వారి తెలివితేటలకు, వారు అందించే సేవలకు, స్వాతంత్ర్యానికి విలువ ఇస్తుంది. తీవ్ర పితృస్వామ్య భావజాలాలను ఎదుర్కోవడానికి రెండు వ్యూహాలు అవసరం: లోపభూయిష్టమైన వ్యాఖ్యానాలను మేధోపరంగా విశ్లేషించడం, సమ్మిళిత నైతిక చట్రాన్ని చురుకుగా ప్రోత్సహించడం. మనం నిర్బంధ న్యాయశాస్త్రం నుండి వికాస న్యాయశాస్త్రం వైపు పయనించాలి. ఇస్లాంలో మహిళా సాధికారత అనేది పురుషులు అధికారాన్ని కోల్పోయే ఒక జీరో-సమ్ గేమ్ కాదు. అది మహిళలకు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని కల్పిస్తూ, మరింత న్యాయ, సమతుల్యమైన సమాజాన్ని సాకారం చేయడమే. ఇస్లాంను ఒక నిశ్చలమైన, మూసివేసిన నియంత్రణ వ్యవస్థగా చూసేవారికి, దానిని న్యాయంపై కేంద్రీకృతమైన ఒక సజీవ, నైతిక ప్రాజెక్టుగా చూసేవారికి మధ్యే నేటి పోరాటం జరుగుతోంది. గౌరవం, విద్య, భాగస్వామ్యంపై సంభాషణను కేంద్రీకరించడం ద్వారా, మనం కేవలం ఒక తీవ్రవాద కథనాన్ని ఎదుర్కోవడమే కాదు. విశ్వాసాన్ని, దాని అసలైన, విముక్తిదాయకమైన ఉద్దేశానికి పునరుద్ధరిస్తాము. ఆధునిక ప్రపంచంలో ఇస్లామిక్ నీతికి మహిళా సాధికారతే అత్యంత ప్రామాణికమైన వ్యక్తీకరణ అని గుర్తించడంలోనే ముందుకు సాగే మార్గం ఉంది.



# భక్తులకు అన్నదానం చేసిన ఎల్కుర్తి నారాయణ, వరలక్ష్మి కుటుంబ సభ్యులు భక్తులతో కిటకిటలాడిన ఆలయం



తెలంగాణ కెరటం ప్రజా ప్రతినిధి ఏప్రిల్ 02: హనుమంతుని జీవితం సమస్త మానవాళికి, ముఖ్యంగా నేటి యువతకు అత్యంత ఆదర్శప్రాయం అని షాద్నగర్ ఏసిపి అన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ సీతారాం హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమంతుడు భక్తి, శక్తి, యుక్తి, మరియు నిశ్చలమైన సేవాభావానికి నిలువెత్తు రూపం అని, రామాయణంలో ఆయన పాత్ర, నిస్వార్థంతో కూడిన కార్యాచరణ, సవాళ్లను అధిగమించే విధానం ఎంతో స్ఫూర్తిదాయకం అని అన్నారు. హనుమంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం ఆకు పూజ మహా మంగళ హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పట్టణానికి చెందిన ఎల్కుర్తి నారాయణ వరలక్ష్మి దంపతులు వారి కుమారులు రామకృష్ణ, శ్రీనివాస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన ఎల్కుర్తి నారాయణ వరలక్ష్మి కుటుంబ సభ్యులను పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, లక్ష్మారెడ్డి, యాదగిరి, తులసి రామ్, రఘునందన్ రెడ్డి, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, జగన్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లాం మహిళలు వార్డు ప్రజలకు సమస్యలుంటే నేరుగా సంప్రదించాలి వైస్ చైర్మన్ షాహిద్ ఉల్ అహద్ అహద్





తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 02 : వార్డు ప్రజలకు ఏవైనా సమస్యలుంటే నేరుగా తనను సంప్రదించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ ఉల్ అహద్ అహద్ అన్నారు. గురువారం కోరుట్ల పట్టణ 30,వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిదూల్ అహద్ అధ్యక్షతన వార్డు సభ కార్యక్రమం నిర్వహించారు. వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అంతర్గత సిమెంట్ రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటుపై నివాసితుల నుండి వినతులు స్వీకరించారు. మురుగు కాలువల పూడికతీత, నిరంతర చెత్త సేకరణ, దోమల నివారణ చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా షాహిద్ ఉల్ అహద్ మాట్లాడుతూ... ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వార్డులోని అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు మంజూరు చేయిస్తామని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాలు, వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను కోరారు. వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ముఖ్యంగా పేదలకు ప్రభుత్వ పథకాలైన పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటానని తెలిపారు. వార్డు ప్రజలకు ఏవైనా సమస్యలుంటే నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కిజర్, ఆరిఫ్ భాయ్, సయ్యద్ ఇబ్రహీం, సులేమాన్, ఫసి, రహీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది మానాల మోహన్ రెడ్డి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 2: నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండలం హాస కొత్తూరు చౌట్ పల్లి గ్రామాల గ్రామ సభలలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తప్ప ఆ తర్వాత ఈ ప్రభుత్వం (కాంగ్రెస్ ) ఏర్పడ్డ వరకు రేషన్ కార్డు ఇవ్వలేదు పిల్లలకి పిల్లలు పుట్టినా కూడా గత టిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వలేదు.ఈ ప్రభుత్వం అడిగిన అందరికీ రేషన్ కార్డు ఇచ్చింది ఇంకా రానివారికి అప్లై చేస్తే అందరికీ రేషన్ కార్డు ఇచ్చి సన్న బియ్యం పంపిణీ చేస్తుంది. మరియు జీరో కరెంట్ బిల్ ప్రతి గ్రామంలో అమల్లో ఉంది చాలామంది నిరుపేదలకు ఊరటను ఇచ్చింది. ఉచిత బస్సు ఆడవారికి ఎక్కడికి వెళ్లాలన్నా రూపాయి ఖర్చు లేకుండా ప్రయాణాలు చేస్తున్నారు బస్సులు తక్కువ ఉన్నాయని ఆర్మూర్ బస్ డిపో కి 36 బస్సులు నూతన బస్సులు వచ్చాయి. అత్తకు 4000 కోడలికి 2000 పెన్షన్ రేషన్ కార్డు ఉంటేనే ఇవ్వడం జరుగుతుంది కాబట్టి రేషన్ కార్డు కంప్లీట్ అయింది కాబట్టి 200000 కొత్త పెన్షన్లకి ప్రభుత్వం క్లియరెన్స్ కూడా ఇచ్చింది అర్హత ఉన్న అందరికీ పెన్షన్లు కచ్చితంగా ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు చౌట్ పల్లి గ్రామంలో 39 ఇందిరమ్మా ఇండ్లు ఇవ్వడం జరిగింది.ఎలక్షన్ల వరకు మాత్రమే పార్టీలు ఎలక్షన్స్ తర్వాత అందరూ ఒకటిగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో కమ్మర్ పల్లి మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు వివిధ గ్రామ సర్పంచులు వార్డు నెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం ప్రజాక్షేత్రంలో ఉండి పని చేస్తాం



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 2 : నిజామాబాద్ జిల్లాఏర్గట్ల మండలం బట్టాపూర్ గ్రామపంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్ ప్రవీణ్ యాదవ్ అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం గ్రామసభ నిర్వహించారు అనంతరం గ్రామస్థాయి అధికారులు గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కావాల్సిన అవసరాల గురించి చదివి వినిపించారు ప్రత్యేక అధికారి ఎంపీడీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గ్రామ స్థాయి అధికారులు గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల గురించి పై అధికారులకు తెలుపుతామని అన్నారు గ్రామ సర్పంచ్ భూషణ వేణి ప్రవీణ్ యాదవ్ ఉప సర్పంచ్ మూడ్ దయానంద్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి కోసం ప్రజాక్షేత్రంలో ఉండి తమవంతు వంద శాతం కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సారంగి ముత్తెమ్మ,పోకల్కార్ గణేష్,మాలవత్ భీమానాయక్,మౌనిక, హేమలత,నీలిమ, అరవింద్,పంచాయతీ కార్యదర్శి ఆకుల రవి, జిపిఓ సంపత్,కారోబార్ కొండ శంకర్,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వేణు గౌడ్, సభ్యులు మహిపాల్ రెడ్డి, చిన్న రెడ్డి, మూడ్ భీముదు నాయక్,అయ పార్టీల నాయకులు,గ్రామస్తులు, తదితరులు,పాల్గొన్నారు.

## అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి మానుక ప్రవీణ్ కుమార్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 02 : ఇటీవల కురిసిన ఈదురు గాలుల వర్షానికి నేలరాలి మామిడి, మొక్కజొన్న, వరి పంటలు నష్టపోయిన కోరుట్ల నియోజకవర్గ రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల, మెట్ పెల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాలలో పర్యటించి, పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా మానుక ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..ప్రభుత్వం వెంటనే రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కోరుట్ల మున్సిపల్ పరిధిలోని ఎకిన్ పూర్ గ్రామంలో రైతులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని కోరారు. రైతు లేనిదే రాజ్యం లేదనే నినాదంతో ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి, జిల్లా కలెక్టర్ లు స్పందించి కోరుట్ల నియోజకవర్గంలోని నష్టపోయిన మామిడి, వరి, మొక్కజొన్న, రైతులను ఆదుకొని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి, రైతుల కళ్ళల్లో ఆనందాన్ని స్ఫూర్తిని నింపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, శంకర్, కుడుమల్ల గంగారం, శేఖర్, వెంకటి, లక్ష్మీనర్సయ్య, శ్రీనివాస్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరులో ఉద్రిక్తత -- కాట శ్రీనివాస్ గౌడ్ నివాసం వద్ద పోలీసుల ముట్టడి



తెలంగాణ కెరటం ఏప్రిల్ 02 పటాన్ చెరువు నియోజకవర్గం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. నిన్న నిర్వహించిన ప్రెస్ మీట్‌లో చేసిన సవాల్ ప్రకారం ఈ రోజు బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవాలయానికి వెళ్లేందుకు ప్రయత్నించిన కాట శ్రీనివాస్ గౌడ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. తెల్లవారుజాము నుంచే ఆయన నివాసం వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేసి, ఇంటిని ముట్టడించారు. కాట శ్రీనివాస్ గౌడ్ శివాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు ముందుగానే అడ్డుకోవడంతో పరిస్థితి రణరంగంగా మారింది. ఈ క్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మరియు పోలీసుల మధ్య తీవ్ర స్థాయిలో తోపులాట జరిగింది. చర్చకు వెళ్లకుండా తమను గృహనిర్బంధం చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని కాట శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయనను పోలీసులు నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## వెంకటాపూర్ లో ప్రత్యేక గ్రామసభ సమావేశం గ్రామ అవసరాల నిమిత్తం స్టీల్ గ్లాస్ లు అందజేత



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 02 : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో సర్పంచ్ ద్యాగ గంగాధర్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, నూతనంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గ్రామ ప్రజలకు గురించి అవగాహన కల్పించారు. గ్రామంలో వివిధ పథకాల ద్వారా లబ్ది పొందిన లబ్దిదారుల వివరాలను తెలియజేశారు. గ్రామంలో ప్లాస్టిక్ నిషేదించే ప్రయత్నంలో భాగంగా గ్రామ పంచాయితీ ఆధ్వర్యలో ఎంపీడీఓ రామకృష్ణ చేతుల మీదుగా గ్రామానికి 250 స్టీల్ గ్లాస్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిట్టల రాజేశ్వరి, వార్డ్ సభ్యులు, గ్రామ కార్యదర్శి నరేష్, గ్రామ స్థాయి సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేయాలి డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 2): రైతులు పండించిన ధాన్యాన్ని ప్రతిజ్ఞ కొనుగోలు చేయాలని డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో వారి స్వగృహంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వ్యాసం కిలో రైతుల పండించిన ప్రతి ఒక్క జొన్న గింజలను కొనుగోలు చేసి ప్రభుత్వం వెంటనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు నానా అవస్థలు పడుతున్నారని పెట్టుబడి మరింత పెరిగిందని ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు 40 క్వింటాళ్ల మొక్కజొన్న దిగుబడి అవుతున్న పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం లేదని, నిబంధనలు వేధించడం వల్ల మిగిలిన పంటను రైతులు కౌలు రైతులు పండించిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో తమ ప్రభుత్వం గ్రామాలలోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలోనే ఒక కేంద్రంలో మాత్రమే కొనుగోలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తిగా రైతులకు అందలేదని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్ను చెల్లించలేదని త్రాగునీటి కనెక్షన్ తొలగించడం దారుణమని, మరోవైపు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సమస్యను పరిష్కరించేందుకు నిధులు కావాలని అసెంబ్లీలో అడగడం ఇక్కడ మాత్రం నీటి కనెక్షన్ తొలగించడం పై చర్యలు తీసుకుంటున్నారు అని అన్నారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అర్థం రవి, బాలా గౌడ్, లక్ష్మయ్య, కౌన్సిలర్ అర్జునయ్య, అహ్మద్,సత్యం, భీముడు, విష్ణు చారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తాం : కౌన్సిలర్ షానాజ్ సుల్తానా రిజ్వాన్ 21,వ వార్డులో ఘనంగా వార్డు సభ



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 02 : కోరుట్ల పట్టణంలోని 21,వ వార్డులో స్థానిక కౌన్సిలర్ షానాజ్ సుల్తానా రిజ్వాన్ అధ్యక్షతన గురువారం వార్డు సభ నిర్వహించగా, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అంతర్గత సిమెంట్ రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటుపై నివాసితుల నుండి వినతులు స్వీకరించారు. మురుగు కాలువల పూడికతీత, నిరంతర చెత్త సేకరణ, దోమల నివారణ చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ..వార్డులోని అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు మంజూరు చేయిస్తామని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాలు, వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను కోరారు. వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ముఖ్యంగా పేదలకు ప్రభుత్వ పథకాలైన పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటానని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్ మహేష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## భక్తి - సేవ - ప్రజలతో అనుబంధం... ఇదే మాద్రి పృథ్వీరాజ్ గారి ప్రత్యేకత.



తెలంగాణ కెరటం ఏప్రిల్ 02 పటాన్ చెరువు ప్రతినిధి పటాన్చెరు పట్టణంలోని వివిధ కాలనీలలో హనుమాన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలలో పాల్గొని భక్తి భావంతో శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్న మాద్రి పృథ్వీరాజ్ అలాగే పటాన్చెరు శాంతినగర్ హనుమాన్ మందిరంలో మాజీ జెడ్పిటిసి మాద్రి జైపాల్ తో కలిసి మరియు రామ మందిర్ వద్ద బంటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి తో కలిసి అన్న వితరణ చేసి సేవా భావాన్ని చాటారు. లిఅలాగే పటాన్చెరువు పట్టణం వెంకటేశ్వర కాలనీలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాద్రి దేవేందర్ రాజు. పట్టణంలోని పలు కాలనీలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని ప్రజలతో కలిసిమెలిసి, వారి ఆనందంలో భాగమై నిజమైన ప్రజానాయకుడిగా నిలిచారు. "మానవ సేవే మాధవ సేవ" అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతున్న నాయకుడు. ప్రజల మధ్య ప్రజల కోసం ప్రజలతో కలిసి పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్.

## "అంజన్నా" జనమంతా సుభిక్షంగా ఉండేలా చూడలన్నా..

### హనుమాన్ ఆలయాల్లో జువ్వాడి నర్సింగరావు ప్రత్యేక పూజలు





తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 02 : కొలిచే భక్తులకు కొంగు బంగారంగా నిలిచే హనుమా "అంజన్నా" జనమంతా సుభిక్షంగా ఉండేలా చూడలన్నా..అని భక్తిశ్రద్ధలతో ఆంజనేయున్ని వేడుకుంటూ హనుమాన్ జయంతోత్సవాల సందర్భంగా హనుమాన్ ఆలయాల్లో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మొక్కులు చెల్లించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. గురువారం హనుమాన్ జయంతి పురస్కరించుకొని కోరుట్ల పట్టణ బస్టాండ్ రోడ్డులో గల హనుమాన్ దేవాలయంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి ఆంజనేయస్వామి దర్శించుకొని జువ్వాడి నర్సింగరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. అనంతరం కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ మహాదేవ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆంజనేయస్వామిని హనుమాన్ జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదానశీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతూ ఆ ఆంజనేయ స్వామి కృపా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, 17,వ వార్డు కౌన్సిలర్ సోగ్రాబీ, మహాదేవ స్వామి ఆలయ చైర్మన్ చెన్నవేని రాములు, మాజీ చైర్మన్ పిట్టల నరేష్, హనుమాన్ దేవాలయ ఈఓ ఎం.విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ఆలయాల ధర్మకర్తలు, హనుమాన్ దీక్ష స్వాములు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు డెయిరీ సైన్స్ ఇంటర్న్‌షిప్ శిక్షణ



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 02 : కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఎస్సీ (డిజెడ్సీ) డెయిరీ సైన్స్ విభాగం విద్యార్థులు, కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్, కరీంనగర్‌లో ఒక నెల రోజులపాటు ఇంటర్న్షిప్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శిక్షణలో భాగంగా విద్యార్థులు పాలు, పాల పదార్థాల తయారీ విధానాలు, వాటి నిల్వ పద్ధతులు, నాణ్యత నియంత్రణ వంటి అంశాలను ప్రత్యక్షంగా నేర్చుకున్నారు. పరిశ్రమలో అనుభవజ్ఞులైన నిపుణుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు ప్రాక్టికల్ పరిజ్ఞానం పొందడం ద్వారా భవిష్యత్తులో ఉపాధి అవకాశాలకు మరింత సన్నద్ధమయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ నడికట్ల సందీప్ డైరీ సెన్స్ అధ్యాపకురాలు శ్రీమతి మమతను, విద్యార్థులను అభినందిస్తూ, ఇలాంటి శిక్షణలు విద్యార్థులలో పరిశ్రమ అనుభవాన్ని పెంపొందించడమే కాకుండా, వారిని సమాజానికి ఉపయోగపడే నైపుణ్యాలతో తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు.

## ఓస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన "నాయకత్వ కార్యక్రమం"లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్



తెలంగాణ కెరటం ఏప్రిల్ 02 పటాన్ చెరువు ఓస్మానియా యూనివర్సిటీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నాయకత్వ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. వారి సందేశం యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ, భవిష్యత్ లక్ష్యాల సాధనలో ముందుకు సాగాలని ప్రేరేపించింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ పాల్గొని విద్యార్థులతో మమేకమయ్యారు. కార్యక్రమం సందర్భంగా విద్యార్థుల ఆలోచనలు అభిప్రాయాలను తెలుసుకుంటూ వారిని ప్రోత్సహించారు. ఈ నాయకత్వ కార్యక్రమం ద్వారా యువతలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతలపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా నిలిచింది. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియడంలో నిర్వాహకులు, పాల్గొన్న ప్రతి ఒక్కరి కృషి ప్రశంసనీయమైంది.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం గ్రామ సర్పంచ్ ఇమ్మడి సైదులు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 2): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం మహాదేవపూర్ గ్రామంలోతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం మహాదేవపూర్ గ్రామంలో నేడు ఘనంగా గ్రామ సభ సర్పంచ్ ఇమ్మడి సైదులు అధ్యక్షతన నిర్వహించారు. సభలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై చర్చించారు. ప్రత్యేకంగా గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, పారిశుధ్య పరిస్థితుల మెరుగుదలపై గ్రామ ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామాన్ని స్వచ్ఛంగా, అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో బల్మూరు మండల పార్టీ అధ్యక్షుడు రాంప్రసాద్ గౌడ్, స్పెషల్ ఆఫీసర్, గ్రామ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, యువకులు, మరియు గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధి సాధ్యమని ఈ గ్రామ సభ మరోసారి నిరూపించింది. గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని సభలో పేర్కొన్నారు.

తెలంగాణ కెరటం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 03.03.2026

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం, ఏప్రిల్ 02,మందమర్రి టౌన్ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మందమర్రి మార్కెట్ అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని గురువారం సర్వాంగ సుందరంగా ఆలయ కమిటీ సభ్యులు తీర్చిదిద్దారు. స్వామి దర్శనం కోసం ఉదయం నుండే మహిళా భక్తులు మంగళ హారతులతో బారులు తీరి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారి సూరిబాబు దంపతులు నిర్వహించిన అన్నదాన ప్రసాద వితరణలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు మాజీ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి మండల ఎమ్మార్వో సతీష్ కుమార్ హాజరై భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఆలయ అర్చకులు సోనాల్ శర్మ మాట్లాడుతూ అంజనీ మాతకు హనుమంతుడు శివని రూపంలో దర్శనం ఇచ్చిన ఈరోజును హనుమాన్ జయంతిగా గోదావరి నది పరివాహక ప్రాంతవాసులందరూ జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు వివిధ పార్టీల నాయకులు వ్యాపారస్తులు ప్రజలు పాల్గొన్నారు.

## దేవాలయానికి స్టీల్ ప్లేట్లు బహుకరించిన డాక్టర్ రేగొండ రాజేష్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 02 : శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవ సందర్భంగా కథలాపూర్ మండలం సిరికొండ హనుమాన్ వాడ హనుమాన్ మందిరంలో ప్లాస్టిక్ వద్దు..ఆరోగ్యమే ముద్దు..ఆరోగ్యమే మహా భాగ్యం అనే మహత్తరమైన నినాదంతో చేపట్టిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి కోరుట్ల విజయ హాస్పిటల్ అధినేత, డాక్టర్ రేగొండ రాజేష్ గురువారం 350 స్టీల్ ప్లేట్లు బహుకరించారు. విజయ హాస్పిటల్ సీనియర్ కాంపౌండర్, సిరికొండ వాసి చిట్కూరి మహేష్ చేతులమీదుగా స్టీల్ ప్లేట్లను అందజేశారు. ఆలయ అభివృద్ధిలో భాగమైన డాక్టర్ రేగొండ రాజేష్, అతడి కుటుంబ సభ్యులకు సిరికొండ ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సైన్యసేన ఆధ్వర్యంలో యువకులకు యువకులు కూడా రాజకీయంలోకి వచ్చి ప్రజా సేవ చేయాలని సభలో మాట్లాడడం జరిగింది



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2: ఎందుకంటే స్వార్థంతో కాకుండా ప్రజలకు ప్రజాసేవ లక్ష్యంగా యువకులు అడుగులు వేయాలి. ముఖ్యంగా గ్రామ ప్రజలకు గాని గ్రామ పెద్దలకు గాని యువకులకు గాని చట్టాలపై అవగాహనతో ముఖ్యంగా ఫోక్సో కేసులపై అవగాహన సదస్సు కూడా ఏర్పాటు చేయాలా ప్రజలకు రాజ్యాంగం పట్ల అలాగే కుల మత విభేదాలు లేకుండా అందరూ అన్నదమ్ములు లాగా కలిసిమెలిసి ఉండి అందరం ఒకటే అని భరోసానిచ్చి ప్రజలందరినీ చైతన్య చేసే దిశగా యువకులు అడుగులు వేయాలని ఈ సభ ద్వారా చెప్పడం జరిగింది వారు సమాజంలో ఒక వ్యక్తికి మర్యాదపూర్వకంగా ఎలా నడుచుకోవాలో దశాదిశగా మన యువకులు భరోసాను కల్పిస్తూ వారు కూడా మార్పు చెంది రాజకీయాలంటే డబ్బుతో కూడుకున్న వ్యవహారం కాదు ప్రజా సేవ చేసి ప్రజల మద్దతుని పొంది ప్రజలకు సేవ చేయడానికి రాజకీయంలోకి రావాలని తప్ప డబ్బు రాజకీయం చేయకూడదని చెప్పేసి ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది అదే విధంగా రాబోయే రోజుల్లో ప్రతి గ్రామాల్లో ప్రతి మండలాల్లో కామారెడ్డి నియోజకవర్గ మొత్తం కూడా పాదయాత్ర నిర్వహించడం జరుగుతుంది ఇట్లు మీ ఎర్రోళ్ల నరేష్ సామాజికవేత్త

## నేడు బావోజి జాతర బ్రహ్మోత్సవాల్లో పాల్గొననున్నా మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు




తెలంగాణ కెరటం వికారా బాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి ఏప్రిల్02 ఉదయం 11:30 గాంటలకు కొత్తపల్లి మండలం తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ గురు లోకామసంద్ మహారాజ్ (బావోజి జాతర) బ్రహ్మోత్సవాలకు మాజీ మంత్రులు హరీష్ రావు. సత్యవతి రాథోడ్.శ్రీనివాస్ గౌడ్. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి.లక్ష్మారెడ్డి.మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి.అంజయ్య యాదవ్.చిట్టెం రామ్మోహన్ రెడ్డి.ఆల వెంకటేశ్వర్ రెడ్డి.ఎస్ రాజేందర్ రెడ్డి. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి. పాల్గొననున్నారు.కావున ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొనగలరు పట్నం నరేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కొడంగల్ నియోజకవర్గం.

## సలేశ్వరం జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



తెలంగాణ కెరటం నాగర్కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 2): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం నల్లమల అటవీ ప్రాంతంలో జరిగే సలేశ్వరం లింగమయ్య స్వామి జాతర ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఏర్పాట్లను పరిశీలించారు. భక్తి శ్రద్ధల మధ్య బుధవారం ఉదయం జాతర ప్రారంభం కాగా గురువారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారని,మూడు రోజులపాటు సలేశ్వరం లింగమయ్య జాతర కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణతో పాటు పక్క కర్ణాటక, మహారాష్ట్ర, రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తుల రాక సందర్భంగా భక్తులకు పూర్తి ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రకృతి సోయగాల మధ్య ఆధ్యాత్మిక వాతావరణం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.భక్తుల సౌకర్యాలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టారు.తాగునీరు, అన్నదానం, విశ్రాంతి మండపాల ఏర్పాట్లు చేశామన్నారు.తాత్కాలిక నివాస సదుపాయాలు భారీ రద్దీ దృష్ట్యా క్యూలైన్లు, పార్కింగ్ సదుపాయాల ఏర్పాటు చేసామని ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. సీసీ కెమెరాలతో నిఘా వ్యవస్థ బలోపేతం చేశామని, పోలీస్ బందోబస్తు కట్టుదిట్టం చేసామని,వైద్య సేవల కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అత్యవసర సేవల కోసం అంబులెన్స్‌లు సిద్ధంగా ఉన్నాయని,అడవి ప్రాంతం నేపథ్యంలో ప్రత్యేక బృందాల సిద్ధం చేశామన్నారు. భక్తులు ఇబ్బందులు ఎదురైతే వెంటనే సమాచారం ఇవ్వాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 24 గంటల పర్యవేక్షణతో అధికారులు విధులు నిర్వహించాలని, ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు.పర్యటనలో అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ అమరేందర్, ఆర్డీవో యాదగిరి తదితరులు పాల్గొన్నారు. భక్తులకు సురక్షితంగా, సౌకర్యవంతంగా జాతర నిర్వహణకు పూర్తి చేసామన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళ్ళురిస్తున్న -టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2: కామారెడ్డి పట్టణ కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళ్ళురిచిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ గడ్డపై తొలి బహుజన చక్రవర్తి. అన్నగారిన వర్గాల ఆత్మగౌరవ పోరుకు నిరంతరం ప్రేరణ నిరంకుశ రాచరికలకు వ్యతిరేకంగా పోరాడిన నాయకుడు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీలు జూలూరి సుధాకర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,పంపరి లక్ష్మణ్, సబ్బాని హరికృష్ణ,మాజీ కౌన్సిల్, పంపరి శ్రీనివాస్,చాట్ల వంశీ,పిడుగు సాయి బాబా, రవీందర్ గౌడ్, సునీల్ గౌడ్, మెహర్ బాబా గౌడ్,చేవెళ్ల రాజు,నర్సుల మహేష్,శేఖర్,బల్ల శ్రీనివాస్, కర్ణాకర్,పందు శ్రీకాంత్, ఉన్నారు.

## కోడూరి హనుమాన్ టెంపుల్ లో -టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజ లో పాల్గొని ఆలయంలో ఘన సన్మానం



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2: హనుమాన్ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణ కేంద్రంలోని కోడూరి హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఆలయ కమిటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు హాజరైన ఆయన, భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు ప్రాంత ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థించారు భక్తులతో కలసి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఆయన హాజరు కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకువచ్చి, భక్తుల్లో ఉత్సాహాన్ని నింపింది.సన్మానంతో గౌరవించిన ఆలయ కమిటీ సభ్యులు,పూజా కార్యక్రమం అనంతరం ఆలయ పురోహితులు మరియు కమిటీ సభ్యులు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ప్రజల కోసం ఆయన చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో,జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీలు జూలూరి సుధాకర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,పంపరి లక్ష్మణ్, సబ్బాని హరికృష్ణ,మాజీ కౌన్సిల్, పంపరి శ్రీనివాస్,చాట్ల వంశీ,పిడుగు సాయి బాబా, రవీందర్ గౌడ్, సునీల్ గౌడ్, మెహర్ బాబా గౌడ్,చేవెళ్ల రాజు,నర్సుల మహేష్,శేఖర్,బల్ల శ్రీనివాస్, కర్ణాకర్,పందు శ్రీకాంత్, ఉన్నారు.

## బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ధైర్యసాహసాలు, సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయం" అని కొనియాడారు. . సామాజిక న్యాయం, సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేసిన మహానేత అని పేర్కొన్నారు. ఆయన జీవితం, సేవలు నేటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని పాపన్న సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్ , సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్ , గౌడ కుల సంఘ నాయకులు రాజా గౌడ్, వెంకట్ గౌడ్, స్వామి, శాంతయ్య, అశ్వక్, నరేష్, జీవన్, స్వప్న, సునీత, బీసీ సంఘం నాయకులు నాగరాజు, ఇతర గౌడ సంఘ నాయకులు, జిల్లా అధికారులు , పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ..జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా టీవీ ప్యానెల్ ప్రారంభం






తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2: కలెక్టర్ చొరవతో కళాశాలలో ఆధునిక సదుపాయాలు జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కామారెడ్డి లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వారు రామ్ కీ ఫౌండేషన్ పరివర్తన ప్రాజెక్టు కింద విద్యార్థుల డిజిటల్ శిక్షణను అభివృద్ధి చేయడానికి రెండు 75 సెంటీమీటర్ల టీవీలను అందజేశారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక శ్రద్ధ వహించి, కళాశాలకు ఈ సదుపాయాలను సమకూర్చారు.ఇదేవిధంగా, కామారెడ్డి జిల్లాలోని మొత్తం 20 జూనియర్ కళాశాలలకు 40 టీవీలను పంపిణీ చేయడం జరిగింది. అలాగే ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృష్ణ ఆదిత్య జిల్లాలోని 20 కళాశాలలకు అదనంగా 80 టీవీ ప్యానెల్‌లను అందజేశారు. ఈ టీవీ ప్యానెల్‌లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం , డిప్యూటీ ఎమ్మార్వో , హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్ నరేష్ గౌడ్ , కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థుల డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## భారత సైన్యంలో చేరడానికి మరో 10 రోజుల అవకాశం - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2: 2027 నియామక సంవత్సరానికి సంబంధించిన భారత సైన్యం నియామక ప్రకటన 13 ఫిబ్రవరి 2026న విడుదలైంది. మొదటగా దరఖాస్తు చివరి తేదీ 01 ఏప్రిల్ 2026గా నిర్ణయించబడింది. ఇప్పుడు అభ్యర్థులకు మరింత అవకాశం కల్పించేందుకు ఈ గడువును 10 ఏప్రిల్ 2026 వరకు పొడిగించారు. ఈ పొడిగింపు ద్వారా ముందు గడువులోపు దరఖాస్తు పూర్తి చేయలేకపోయిన అర్హత కలిగిన యువతకు మరొక అవకాశం లభిస్తుంది. అందువల్ల అభ్యర్థులు ఈ అదనపు సమయాన్ని సద్వినియోగం చేసుకుని, గడువు ముగిసే ముందు తమ దరఖాస్తులను పూర్తి చేయాలి.

**దరఖాస్తు చేసుకునేందుకు అధికారిక వెబ్‌సైట్:** www.joinindianarmy.nic.in అభ్యర్థులు తమ వయస్సు, విద్యార్హతలు, శారీరక ప్రమాణాలు వంటి అర్హతలను అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవాలి.

భారత సైన్యం దేశ యువతకు సమాన అవకాశాలు కల్పించేందుకు పూర్తిగా ఆటోమేటెడ్, న్యాయమైన మరియు పారదర్శకమైన విధానాన్ని అనుసరిస్తోంది.

**అభ్యర్థులకు ముఖ్య సూచన:** మధ్యవర్తులు లేదా మోసగాళ్లపై నమ్మకం పెట్టుకోకండి. ఎంపిక పూర్తిగా ప్రతిభ ఆధారంగానే జరుగుతుంది. ఎవరికీ ఈ ప్రక్రియలో జోక్యం లేదు.

## కల్లూర్ గ్రామంలో ప్రత్యేక గ్రామసభ సమావేశం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 02 : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం కోరుట్ల మండలం కల్లూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ చిట్నేనీ లత రమేష్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, నూతనంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో వివిధ పథకాల ద్వారా లబ్ది పొందిన లబ్దిదారుల వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగ స్వామి, స్పెషల్ ఆఫీసర్ సబిత, వార్డు సభ్యులు తర్ర సునీత, రామగిరి శ్రీధర్, చిట్నేనీ శైలజ, సంకె స్రవంతి, గజం గంగాధర్, చిట్నేని జగన్, వనతడుపుల పెద్ది రాజు,ప్రిన్సిపాల్ మోహన్, పంచాయతీ కార్యదర్శి శ్రీరాముల సరిత, కారోభార్ ప్రమోద్, ఉపాధ్యాయ బృందం, గ్రామ అధికారులు, గ్రామ స్థాయి సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికతో తర్నికల్ గ్రామాభివృద్ధికి కొత్త దిశ

తెలంగాణ కెరటం కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 02నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ ప్రజా పాలన గ్రామసభకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ....... ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలను తెలుసుకుని ప్రణాళికలు రూపొందించడం ద్వారా నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కీలకంగా మారనుందని, మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వరకు ఈ కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా 460 గ్రామపంచాయతీలు మరియు నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట మున్సిపాలిటీల పరిధిలోని 85 వార్డుల్లో గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఐదు దశల్లో అమలు చేస్తూ, ఏప్రిల్ 16న మండల స్థాయి, మే 2న నియోజకవర్గ స్థాయి, మే 22న జిల్లా స్థాయి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంతో ఈ కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు.విద్య, వైద్య, వ్యవసాయం సహా పది ముఖ్య థీమ్‌లతో రూపొందించిన ఈ ప్రణాళిక గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన వివరించారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను అమలు చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. గ్రామ సభల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతోందని తెలిపారు.ఈ సందర్భంగా రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రుణ మాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాల వివరాలను ప్రజలకు తెలియజేస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యం నిజమైన లబ్ధిదారులకు ఈ పథకాలు చేరేలా చూడటమేనని కలెక్టర్ స్పష్టం చేశారు.విద్యా రంగంలో కూడా పలు మార్పులు తీసుకొస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ నుంచి పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించడంతో పాటు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు అల్పాహారం మరియు మధ్యాహ్న భోజన పథకాన్ని కొత్తగా ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. అదేవిధంగా ప్రతి కుటుంబానికి ?5 లక్షల ప్రమాద భీమా కల్పించే ఇందిరమ్మ ఆర్థిక భీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు.పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్, ఈ-సిగరెట్ల వినియోగంపై జాగ్రత్తలు తీసుకోవాలని, వాటి వల్ల విద్యార్థులు మరియు కుటుంబాలకు కలిగే నష్టాన్ని గుర్తించాలని కలెక్టర్ సూచించారు.గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై ఈ 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రణాళిక ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమై, గ్రామాల పచ్చదనం మరియు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, మండల స్థాయి అధికారులు, తర్నికల్ గ్రామ సర్పంచ్ చెన్రెడ్డి వరలక్ష్మి పవన్ కుమార్ రెడ్డి,ఉపసర్పంచ్, గ్రామ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి కల్పన ప్రభుత్వ లక్ష్యం.**

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక గ్రామసభలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**

తెలంగాణ కెరటం ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 2 రాష్ట్రంలో 24 నెలల క్రితం ఏర్పాడిన ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పాడిన నాటి నుండి నేరెళ్ల గ్రామానికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ. 134.90 కోట్ల ప్రభుత్వం అందించిందని మంత్రి తెలిపారు. రైతు బీమా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ చేయూత పెన్షన్, కళ్యాణ లక్ష్మి, ఇందిరా మహిళా శక్తి, వడ్డీ లేని రుణాలు కొత్త రేషన్ కార్డు వంటి పథకాలను ప్రభుత్వం అందజేస్తుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ వివరించారు. వీటితోపాటు కొత్తగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉదయం టిఫిన్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వివరించారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని, కుటుంబ పెద్ద ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల పాలు కాకుండా ఇందిరమ్మ జీవిత ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు మంత్రి లక్ష్మణ్ కుమార్ వివరించారు. ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా నేరెళ్ల గ్రామంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేస్తున్నామని మంత్రి తెలిపారు. పేద ప్రజలు తమ పిల్లలకు ప్రైవేటు విద్యను అందించలేని స్థితిలో ఉన్నారని పేద ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించాలనేది ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని మంత్రి అడ్లూరి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం అనేక నిధులు కేటాయిస్తుంద ని గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి నాణ్యమైన ఉచిత విద్యను పొందాలని మంత్రి పిలుపునిచ్చారు. నేరెళ్ల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు తీసుకున్న నిర్ణయాలను ప్రణాళిక ప్రకారం అమలు చేస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు

ఈ కార్యక్రమంలో నేరెళ్ల సర్పంచ్ బాలగౌడ్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ సంఘనభట్ల దినేష్ శర్మ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు అరటిపండ్ల పంపిణీ

తెలంగాణ కెరటం మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 02) హనుమాన్ జయంతి సందర్భంగా కీసర మండలంలో భక్తి, సేవా కార్యక్రమాలు భక్తి పరవశంలో కొనసాగాయి. కీసర హనుమాన్ ఆలయంలో భక్తుల రద్దీ నెలకొనగా, సామాజిక సేవా కార్యకర్త, గ్రామ పంచాయతీ మాజీ వార్డ్ సభ్యుడు తుడుం శ్రీనివాస్ భక్తులకు అరటిపండ్లు పంపిణీ చేసి సేవా భావాన్ని చాటుకున్నారు.ఆలయానికి విచ్చేసిన భక్తులు దర్శనాలు చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొనగా, నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులకు సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తుడుం శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ప్రెసిడెంట్ గోరంటి ప్రవీణ్, యువ నాయకులు నాయకపు శ్రీకాంత్ ముదిరాజ్, మొరుగు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

**మున్సిపల్ కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ 06,వ వార్డులో ప్రత్యేక వార్డు సభ నిర్వహణ**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 02 : వార్డులోని ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని కోరుట్ల మున్సిపల్ 06,వ వార్డు కౌన్సిలర్ శిరీష శేఖర్ అన్నారు. కోరుట్ల మున్సిపల్ పరిధిలోని 06,వ వార్డులో గురువారం వార్డు సభను నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా మురుగు కాలువల పూడికతీత, నిరంతర చెత్త సేకరణ, దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని కోరారు. అలాగే అంతర్గత సిమెంట్ రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటుపై వినతులు సమర్పించారు. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని నివాసితులు విన్నవించారు. కౌన్సిలర్ శిరీష శేఖర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు మంజూరు చేయిస్తామని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా ప్రత్యేక చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని, ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని కోరారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ.. వార్డు సభలో వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ వినయ్, జిపిఓ సాగర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ చర్యల పరిశీలన: కేంద్ర పర్యావరణ శాఖ బృందం పర్యటన



తెలంగాణ కెరటం, ఏప్రిల్ 02,మందమర్రి టౌన్ సింగరేణి మందమర్రి ఏరియాలో చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ చర్యలను కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (మోఫ్) ఉన్నతాధికారుల బృందం గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించింది.కేంద్ర పర్యావరణ శాఖ సలహాదారు తరుణ్ కత్తుల, పర్యావరణ అధికారుల బృందం, సింగరేణి కార్పొరేట్ జి.ఎం (ఎన్విరాన్మెంట్) సైదులు, మందమర్రి ఏరియా జి.ఎం ఎన్ రాధాకృష్ణలతో కలిసి వివిధ ప్రాంతాలను సందర్శించారు.రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ గని పరిసర ప్రాంతాలను అధికారులు సందర్శించి, అక్కడ అమలు చేస్తున్న కాలుష్య నివారణ చర్యలను అడిగి తెలుసుకున్నారు.హరితహారం - ప్లాంటేషన్: ట్రావెలింగ్ రోడ్ల వెంబడి చేపట్టిన ఎవెన్యూ ప్లాంటేషన్, గనుల పరిసరాల్లో పెరిగిన పచ్చదనాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఏరియాలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలు, గనుల వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్లను తనిఖీ చేశారు. నీటి శుద్ధి ప్రక్రియ పునర్వినియోగంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం ఎస్.డి.టి.సి కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో, మందమర్రి ఏరియాలో పర్యావరణ సమతుల్యత కోసం తీసుకుంటున్న చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పర్యావరణ నిబంధనల అమలులో ఏరియా యాజమాన్యం ప్రదర్శిస్తున్న చొరవను కేంద్ర అధికారులు అభినందించారు.ఈ పర్యటనలో ఎస్.ఓ. టు జి.ఎం జి.ఎల్. ప్రసాద్, ఆర్కే ఓసి మేనేజర్ పంకజ్, ఎన్విరాన్మెంట్ అధికారి వెంకటరెడ్డి మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మేం పాలకులం కాదు! సేవకులం అన్న ప్రజా ప్రభుత్వం యొక్క కలలను సహకారం చేయడంలో మన వంతు పాత్ర పోషించాలి: సర్పంచ్ శ్రీమతి నారెడ్డి . కవితసుదర్శన్ రెడ్డి



తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గాలివారి గూడెం గ్రామపంచాయతీలో జరిగిన గ్రామసభలో సర్పంచ్ శ్రీమతి నారెడ్డి . కవితసుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నిరుపేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ఈ సంక్షేమ పథకాలను పారదర్శకంగా ప్రజలకు చేరేలా ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొనడం జరిగింది. అదేవిధంగా వేసవి కాలం దృష్ట్యా గ్రామపంచాయతీలో ఎలాంటి త్రాగునీటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని చెప్పడం జరిగింది. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, యువకులు రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించి యాక్సిడెంట్ల బారిన పడకుండా చూసుకోవాలని గ్రామ సభలో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరిపెడ ఎస్.ఐ. వీరభద్రరావు ,ఉప సర్పంచ్ బల్లెం ఎల్లయ్య, స్పెషల్ ఆఫీసర్ పావని, అంగన్వాడీ టీచర్స్, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్, మహిళలు,వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# రాజారాం పల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పలు అభివృద్ధి సంక్షేమం గురించి వివరించిన సర్పంచ్ సంఘ రమేష్ యాదవ్



తెలంగాణ కెరటం ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 2 ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం (99 కార్యాచరణ ప్రణాళిక ) లో భాగంగా గురువారం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామంలో సర్పంచ్ సంఘ రమేష్ యాదవ్ అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సభ నిర్వహించబడింది .ఈ గ్రామసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి, రైతు భరోసా రైతు రుణమాఫీ, మహాలక్ష్మి పథకం,మహిళా సంఘాలకు ఇచ్చినటువంటి రుణాల గురించి అదే అదేవిధంగా గ్రామంలోని అభివృద్ధి పనుల గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో డి.కృపాకర్ హౌసింగ్ ఏ ఈ ఎస్.గౌతమి విద్యుత్ ఏ ఈ సమ్మయ్య పంచాయతీ కార్యదర్శి డి. మల్లేశం ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు గ్రామస్థాయి అధికారులు గ్రామ ప్రజలు మహిళ సంఘ సభ్యులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి పత్రం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 02 : మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం కోరుట్ల ఆర్టీవోకు వినతి పత్రం అందజేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 20 వేల నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనుప్ రావులు మాట్లాడుతూ.. ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను త్వరగా ఏర్పాటు చేసేలా చూడాలని ఆర్టీవోను కోరారు. పంట నష్టం గురించి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారులు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, యువ మోర్చా అధ్యక్షులు కలాల సాయిచంద్, మాజీ కౌన్సిలర్ పెండం గణేష్, సుధవేణి మహేష్, తులసి కృష్ణ, బెక్కం అశోక్, మ్యాకల గణేష్, ఉరుమడ్ల చరణ్, ఎల్లాల నారాయణరెడ్డి, ఎంబేరి నాగభూషణం, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, రాధారపు సత్యనారాయణ, మైదం సత్యనారాయణ, గోనేరాజారాం, చెట్టి పెల్లి ఓం ప్రకాష్, దమ్మ సంతోష్ రెడ్డి, బాల్క ప్రేమ్ సాగర్, మామిడి మల్లేష్ రెడ్డి, కచ్చురమేష్, సంపత్ మల్లేశం, మామిడి మల్లేశం, గడ్డం తిరుపతి రెడ్డి, శనిగారపు గంగ రాజం, లాండిరి అంజయ్య, శనిగరపు చిన్న గంగరాజు, మామిడి రాజేశ్వర్ రెడ్డి, మామిడి భూమారెడ్డి, తీగల శ్రీనివాస్ రెడ్డి, మిట్టపల్లి తిరుపతిరెడ్డి, చలిగారపు గంగరాజు, బిజెపి బిజెవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ లో ఇంటింటికి సిపిఐ కార్యక్రమం పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 2): నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జమీన్ గడ్డ వరిదేల ప్రాంతాల్లో గురువారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు సిపిఐ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఇంటింటికి సిపిఐ గడపగడపకు సిపిఐ కార్యక్రమంలో ప్రజల నుండి అద్భుతమైన స్పందన లభిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీని ఎర్రజెండాను ప్రజల్లోకి తీసుకునేందుకు మంచి ఆస్కారం లభించిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా సమైక్య నాయకురాలు మాజీ సర్పంచ్ ఆర్.ఇంద్రమ్మ, సిపిఐ కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు, కోడేరు మండల కార్యదర్శి తపిడ కిరణ్ కుమార్, కొల్లాపూర్ పట్టణ కార్యదర్శి ఎండి యూసుఫ్, పట్టణ సహాయ కార్యదర్శి రమణ, మండల నాయకులు చేపల శేఖర్, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న బిజెపి నాయకులు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 02 : హనుమాన్ జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలోని వేములవాడ రోడ్డు శ్రీ అభయాంజనేయ స్వామిని బిజెపి నాయకులు గురువారం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు. జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్, సీనియర్ నాయకుడు సుధవేని మహేష్, కలాల సాయి చందు, సుతారి శ్రీనివాస్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, ఓం ప్రకాష్, ఆలయ అధ్యక్షుడు నీలి ఆంజనేయులు, జాప లచ్చన్న, బండారు శంకర్, శ్రీరాముల అమరెందర్, బండారి శ్రీనివాస్, మార్గం ప్రతాప్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ భక్తాంజనేయ స్వామి ఆలయానికి వస్తువుల విరాళం



తెలంగాణ కెరటం ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 2 జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం వెల్గటూర్ గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయానికి భక్తులు తమ ఉదారతను చాటుకున్నారు. గ్రామానికి చెందిన దాతలు రామగుండం సంతోష్ – కవిత దంపతులు ఆలయ అవసరాల నిమిత్తం 200 స్టీల్ ప్లేట్లు, 50 గ్లాసులను విరాళంగా అందజేశారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేశ్ గౌడ్ సమక్షంలో ఈ వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా దాత సంతోష్‌ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి, స్వామి వారి జ్ఞాపికను (ఫోటో) బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి భక్తుల సౌకర్యార్థం వస్తువులను అందజేసినా దాతలను గ్రామస్తులు మరియు ఆలయ కమిటీ వారు అభినందించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్, వార్డ్ సభ్యులు గుండాటి సందీప్ రెడ్డి, నక్క సురేష్, ఎనగందుల నరేష్, బండమీది గోపి, సాగని శ్రీనివాస్, గుమ్ముల మల్లేష్, గుమ్ముల అజయ్, మూగల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సుతారి శ్రీనివాస్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 02 : కోరుట్ల బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా సుతారి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రధాన ఎన్నికల అధికారి ముబీన్ పాషా, ఎన్నికల అధికారులు గోసికొండ సురేష్, చింత సూర్యనారాయణ ప్రసాద్ లు ప్రకటించారు. ఈ సందర్భంగా న్యాయవాది సుతారి శ్రీనివాస్ ను పలువురు న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు అభినందించారు..

## నంది వడ్డేమాన్ లో భక్తిశ్రద్ధలతో ఉమామహేశ్వర వ్రతాలు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 2): నాగర్ కర్నూలు జిల్లా బిజినేపల్లి మండలం నంది వడ్డేమాన్ గ్రామంలో శ్రీ జేష్ఠ మాస సమేత శనేశ్వర స్వామి ఆలయంలో 26వ బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి వ్రతం శాస్త్రవేత్తంగా శాంతి, దుర్గా, రుద్ర, హోమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధానాక్షకుడు డాక్టర్ గోవా మఠం విశ్వనాథ శాస్త్రి తెలిపిన వివరాల ప్రకారం శనేశ్వర స్వామిని పునప్రతిష్టించి నేటికి 26 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గురువారం నిర్వహించిన బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమంలో మండల ఎస్సై శ్రీనివాస్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమూర్తులైన అర్చక బృందం ఆధ్వర్యంలో ఉమామహేశ్వర వ్రతం నిర్వహించారు. ఈ వ్రతం ద్వారా సకాలంలో వర్షాలు పాడిపంటలు సమృద్ధి, ప్రకృతి విపత్తుల నివారణ, అష్ట ఐశ్వర్యాలు ప్రాప్తి కలుగుతుందని, అర్చకులు విశ్వనాథ శాస్త్రి వివరించారు. ఈ పూజా కార్యక్రమంలో భాగంగా ఉమామహేశ్వరులకు పంచామృతాభిషేకాలు వినాయక స్వామి ప్రత్యేక అర్చన నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు శాంతి హోమం నిర్వహించి పూర్ణాహుతి చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బండ్లతో ఆలయ చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అన్నవితరణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ 316వ వర్ధంతి



తెలంగాణ కెరటం, ఏప్రిల్ 02,మందమర్రి టౌన్ మందమర్రి పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మహారాజా సర్దార్ పాపన్న గౌడ్ 316వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ఆవరణలో భక్తి, గౌరవ వాతావరణంలో వర్ధంధి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 17వ శతాబ్దంలో మొఘల్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన బహుజన చక్రవర్తి అని, ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించిన ఆయన గోల్కొండ కోటను ఆక్రమించి, స్వతంత్ర రాజ్యాలు స్థాపించారని గుర్తు చేశారు. సర్దార్ పాపన్న గౌడ్ సామాజిక న్యాయం కోసం, పీడిత వర్గాల హక్కుల కోసం పోరాడిన మహానుభావుడని కొనియాడారు. ఆయన త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, స్వాభిమానం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి వెంకటేష్ గౌడ్, సావుల వెంక గౌడ్, గొడిసెల రాజా గౌడ్, గొడిసెల శంకర్ గౌడ్, వీరగోని భాస్కర్ గౌడ్, గడ్డం రవి గౌడ్, బుర్ర ఆంజనేయులు గౌడ్, పంజాల రాజా గౌడ్, కె వెంక గౌడ్, కత్తి నరస గౌడ్, సింగారపు లక్ష్మణ్ గౌడ్, అరిగెల రమేష్ గౌడ్, తాళ్లపల్లి గంగాగౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం పెద్దలు, యువకులు, స్థానికులు పాల్గొని పాపన్న గౌడ్ సేవలను స్మరించుకున్నారు.

## భక్తిశ్రద్ధల మధ్య హనుమాన్ విజయోత్సవ వేడుకలు

### – మంబాపూర్ లో ఘనంగా నిర్వహించిన గ్రామ యువకులు



తెలంగాణ కెరటం ఏప్రిల్ 02 గుమ్మడిదల మండలం పటాన్చెరువు ప్రతినిధి గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ విజయోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం గ్రామ యువకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి



ఖమ్మం, ఏప్రిల్ 2 (తెలంగాణ కెరటం): ఖమ్మం నగరంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. పాపన్న ఆశయాలను సాధించేందుకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాలు ఒకటైనప్పుడే రాజ్యాధికారం వస్తుందని బీసీ నాయకులు అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు యాదవ్, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, ఖమ్మం నగర 42వ డివిజన్ తోడేటి లింగరాజు యాదవ్, ఎస్సీ సెల్ నెమలి కిషోర్, ఆరంపుల వీరభద్రం, ప్రచార కార్యదర్శి షకీనా 21 డివిజన్ ఉస్మాన్ పోలెపొంగు వెంకట్, కందాల వీరేంద్ర, బీసీ నాయకులు తదితరులు ఉన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



తెలంగాణ కెరటం ఏప్రిల్ 02 కథలోర మండలం హత్నూర మండలం నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ జిల్లా సహ బౌద్ధిక్ ప్రముఖ్ మేకల శ్రీకాంత్ నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరై శ్రీకాంత్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటిలో ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ సూర్యనారాయణ జైపాల్ రెడ్డి, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ మరియు డి ఎం హెచ్ ఓ

### పేషెంట్లకు 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలి





తెలంగాణ కెరటం మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 02) ఎంతో నమ్మకంగా వచ్చే పేషంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. గురువారం కూకట్పల్లి లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డి ఎం హెచ్ ఓ ఉమాగౌరి తో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు అంకితభావంతో పేషంట్లుకు సేవలు అందించాలని, అన్ని వేళలలో వైద్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజుకు ఎంత మంది పేషంట్లు వస్తారని, వారి వివరాలను సంబంధిత రిజిష్టర్లలో నమోదు చేస్తున్నారా అని అడిగి రిజిష్టర్లను పరిశీలించారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి కావలసిన మరమ్మత్తులు, ఇన్ ఫ్రాస్ట్రక్చర్, డెలివరీ టీమ్స్ వంటి సమస్యలను మెడికల్ ఆఫీసర్ కలెక్టర్ కు తెలుపగా, కలెక్టర్ స్పందిస్తూ అవసరమైన వాటికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. శానిటేషన్ వారితో సమన్వయం చేసుకుంటూ ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మందుల గదిని పరిశీలించి ఎక్స్పైరీ డేట్ పరిశీలించి మందులు అందించాలని సిబ్బందికి సూచించారు.

## శ్రీ మహా చండీ సాహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి మరియు "కాట" దంపతులు



తెలంగాణ కెరటం ఏప్రిల్ 02 పటాన్ చెరువు ప్రతినిధి సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామంలో సర్పంచ్ ఎల్లగోని విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహా చండీ సాహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించడంతో పాటు సమాజంలో మానవతా విలువలను పెంపొందించేందుకు తోడ్పడతాయన్నారు. దేవాలయాల అభివృద్ధికి భక్తుల సేవకు అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు మా పూర్తి మద్దతు ఉంటుందని" తెలిపారు.

## జవహర్ రోడ్ హనుమాన్ దేవాలయంలో జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 02 : హనుమాన్ జయంతోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని వాడవాడల హనుమాన్ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని జవహర్ రోడ్ లో గల ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు పాలేపు రాము శర్మ ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ, గణపతి ఆరాధన, స్వస్తి పుణ్యా వచనం, ఆంజనేయ స్వామి ఫల పంచామృత అభిషేకం, సహస్రనామాలతో పుష్పార్చన, తమలపాకులు, వడలతో అభిషేకించారు. మహా హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణతో కార్యక్రమాన్ని ముగించారు. అనంతరం మహిళలు సామూహిక హనుమాన్ చాలీసా, దండక పారాయణాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. పలువురు పట్టణ ప్రముఖులు జయంతి వేడుకలకు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ నిర్వహణ కమిటీ తగిన ఏర్పాట్లను చేశారు. భక్తులు అన్నప్రసాద వితరణలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తాటికొండ ఆంజనేయులు, అల్లాడి ప్రవీణ్, చిద్రాల వినోద్, గరిపెల్లి శ్రీనివాస్, అల్లాడి మహేష్, కంటాల నవీన్, గుడిసె కోటేశ్వర్, ఏనుగందుల శ్రీనివాస్, చాడ వెంకటేష్, తిరుమల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed Published & Owned by KUKKLA RAJU, Printed at: VARNITHA PRINTING PRESS, 3-22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL KAMAREDDY DISTRICT 503144. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE,RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR& MANAGING DIRECTOR KUKKLA RAJU. RNI NO TELTEL/2022/82307 Cell: 9032191112 Email: telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net